నేటినిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 2-8-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:263 పేజీలు:6 వెల: రూ.1/-

**నేటి కందం- నేటికి అందం**

శ్రమతోడుత"ఐ యన్ యస్
హిమగిరి" నిర్మింపబడగ-హేరంబు కృపన్
ప్రమదము గొలుపగ నేడది
కమిషన్ చేయింపబడెను కావగ జలధిన్!!

(సముద్ర రక్షణ కొరకై ఈరోజు ఐఎన్ఎస్ హిమగిరి నౌక కమిషన్ చేయించ బడినది..)



-రాధశ్రీ
సెల్:9494481210

**చురక**

పహల్గాం సిందూర్
ప్రశ్నలకు బదులేది
ప్రజల్లోని సంశయాలు
పారదోలె నెలువేది.
పార్లమెంటు సాక్షిగా
ప్రతిపక్షం ఎంతడిగినా
దాచిపెడుతూ ప్రభుత్వం
దాటవేస్తే ఇది తగునా



-వేల్పుల నారాయణ
9440433475

# వైటీపీఎస్ మొదటి యూనిట్ ప్రారంభం



## -జాతికి అంకితం చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
## -పాల్గొన్న మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే

నల్గొండ, ఆగష్టు 1: నల్లగొండ జిల్లా దామర్లచర్ల మండలం వీర్లపాలెం వద్ద గల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని స్టేజ్ -1 లోని 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన ఒకటవ యూనిట్‌ను శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అలాగే రూ.970 కోట్ల వ్యయంతో వైటీపీఎస్‌లో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఈ డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్లను పూర్తిచేసి 2026 జనవరి నుండి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు గాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా టౌన్‌షిప్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల, ఆస్పత్రులు నిర్మించి, అంబులెన్స్ ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా మేలు జరిగేలా చూడాలన్నారు. బొగ్గు లారీలు, బూడిద లారీలతో రోడ్లు దెబ్బతిన్న కారణంగా సీసీ రోడ్లను మంజూరు చేయడం జరిగిందని, యుద్ధ ప్రాతిపదికన సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఇందుకు సంబంధించి నష్ట పరిహారం, భూ సేకరణకు సంబంధించిన పనులు సైతం వెంటనే పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీశ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైటీపీఎస్ ప్రస్తుత పరిస్థితిని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోల్ డైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై.రాజశేఖర్ రెడ్డి, జెన్‌కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్‌కో హెచ్‌ఆర్ డైరెక్టర్ వి.కుమార్ రాజు, వైటీపీఎస్ పర్యవేక్షక ఇంజినీర్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# లోక్‌సభలో పదో రోజూ ఆగని ఆందోళనలు.. సోమవారానికి వాయిదా

న్యూఢిల్లీ,ఆగష్టు 1:పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై 10 రోజులవుతున్నా లోక్‌సభ లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగాయి. బీహార్‌లో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. స్పీకర్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ప్రతిపక్ష సభ్యులు పట్టించుకోకపోవడంతో సభను ముందుగా మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత 2 గంటల వరకు వాయిదా వేశారు.

మధ్యాహ్నం 2 గంటలకు లోక్‌సభ తిరిగి ప్రారంభమైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించలేదు. ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కంటిన్యూ చేశారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రత్యేక చర్చ చేపట్టాలని నినాదాలు చేశారు. దాంతో స్పీకర్ ఓంబిర్లా సభను సోమవారానికి వాయిదా వేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ పునఃప్రారంభం కానుంది.

అయితే లోక్‌సభలో 10వ రోజూ కూడా ఎలాంటి చర్చ జరగకపోయినా కేంద్ర ప్రభుత్వం మాత్రం మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో రిప్రజెంటేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఇన్ అసెంబ్లీ కాన్‌స్టిట్యూన్సీస్ ఆఫ్ ద స్టేట్ గోవా బిల్లు - 2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు - 2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు - 2024 ఉన్నాయి.

# ఆపరేషన్ శివ్ శక్తి.. 100 రోజుల్లో
# 12 మంది మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌లు హతం

న్యూ డిల్లీ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );పహల్గాం దాడి తర్వాత దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై భద్రతా దళాలు ప్రత్యేకంగా దృష్టిపెట్టాయి. ఇందులో భాగంగా జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా పలు ఆపరేషన్‌లు చేపట్టాయి. ఈ ఆపరేషన్‌ల ద్వారా 100 రోజుల్లో 12 మంది మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌లను అంతం చేసినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. హతమైన 12 మందిలో ఆరుగురు పాకిస్థాన్ ఉగ్రవాదులు కాగా.. మిగతా వారు జమ్ము కశ్మీర్‌లో జరిగిన ప్రధాన ఉగ్రదాడుల్లో పాల్గొన్న స్థానికులు. ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. మే 6-7 మధ్య చేపట్టిన ఈ ఆపరేషన్ సందర్భంగా పాక్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడింది. ఈ దాడిలో 100 మందికిపైగా ఉగ్రవాదులను త్రివిధ దళాలు మట్టుబెట్టాయి. ఆ తర్వాత పలు ఆపరేషన్‌ల ద్వారా ఉగ్రవాద ఏరివేతను కొనసాగించాయి. వీటిలో అత్యంత ముఖ్యమైనది 'ఆపరేషన్ మహాదేవ్' ఈ ఆపరేషన్‌లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు హతమార్చాయి. జులై 28న శ్రీనగర్‌లోని దచిగామ్ ప్రాంతం సమీపంలో సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్ము కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాదులు సులేమాన్, ఆఫ్ఘన్, జిబ్రాన్ హతమయ్యారు. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ముష్కరులని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాతి రోజే శివశక్తి పేరుతో మరో ఆపరేషన్ ను భద్రతా దళాలు మొదలు పెట్టారు. ఈ ఆపరేషన్‌లో సైన్యం మరో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టింది. పహల్గాం దాడి తర్వాత దక్షిణ కశ్మీర్, షోపియన్, పుల్వామాలో ఉగ్రవాదుల కోసం భద్రతా దళాలు వేట కొనసాగించాయి. షోపియన్‌లోని కెల్లర్ ఫారెస్ట్‌లో జరిగిన ఆపరేషన్‌లోముగ్గురు లష్కరే ఉగ్రవాదులు హతమయ్యారు. మే 15న ట్రాల్‌లోని నాదర్ ప్రాంతంలో జరిగిన మరో ఆపరేషన్‌లో ముగ్గురు ముష్కరులను మట్టుబెట్టాయి. పహల్గాం దాడికి ముందు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో దాదాపు 42 ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు చురుకుగ్గా పనిచేస్తున్నట్లు ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు గుర్తించాయి. వాటిల్లో 110-130 మంది ఉగ్రవాదులు ఉన్నట్లు పేర్కొన్నాయి. కశ్మీర్‌లో దాదాపు 70 నుంచి 75 మంది ఉగ్రవాదులు చురుగ్గా ఉండగా.. జమ్ము, రాజౌరి, పూంచ్‌లో 60-65 మంది ఉగ్రవాదులు ఉగ్ర కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.

# మహిళల భద్రతే తొలి ప్రాధాన్యం : ఎస్పీ రోహిత్ రాజు



ఖమ్మం, ఆగష్టు 1:మహిళల భద్రతే తమ తొలి ప్రాధాన్యం అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లిలో గల షీ టీమ్స్ అలాగే ఏహెచ్‌టీయూ కార్యాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బ్లాక్ మెయిల్, ఇతర ఇబ్బందులు ఎదుర్కనే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చున్నారు. జిల్లా షీ టీమ్స్ నంబర్ 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలుపొచ్చాన్నారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

మానవ అక్రమ రవాణా చేసి, వారి అవయవాలను విక్రయించడం, వారితో వెట్టిచాకిరి చేయించడం, వ్యభిచారంలోకి లాగడం, బాల్య వివాహాలు చేయడం లాంటివి జరుగకుండా ఏహెచ్‌టీయూ సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు. ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సీఐ రాము, ఏఎస్ఐ నాగయ్య, షీ టీమ్ సభ్యులు మల్లికాంబ, రాంబాబు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మిన యాజమన్యంపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 01 : రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన షాప్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామ శివారు చెరువుముంద తండావాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎస్వీ అగ్రిమాల్ ఫెస్టిసైడ్ దుకాణం ఎదుట రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. నెల రోజులు క్రితం పట్టణంలోని ఎస్వీ అగ్రిమాల్ షాప్‌లో యశస్విని, మైక్రో, బీ 22 మిరప విత్తనాలను 10 మంది రైతులను కలిసి కొనుగోలు చేశామన్నారు.

నారు పోసిన తర్వాత నాలుగు రోజులకే మొలకలు రావాలని, పది రోజులైన రాక పోవడంతో షాప్ యజమానిని దగ్గరకు వెళ్లి అడిగినట్లు తెలిపారు. విత్తనాల ఏజెంట్ వచ్చి చూస్తాడని చెప్పారని, ఆయన చూసి 20రోజులు తర్వాత మొలకలు వస్తాయని చెప్పారని, 25 రోజులు చూసినా మొలకలు రాలేదని వాపోయారు. ఈ రోజు వచ్చి షాప్ యజమానిని అడిగితే ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నట్లు చెప్పారు. ఒక్కోరైతు సుమారుగా రూ.30వేల నుంచి రూ.40 వేలు ఖర్చు చేసి విత్తనాలు కొంటే కంపెనీ వారిని అడిగాలని దాట వేసే మాటలు మాట్లాడుతున్నారని, దుకాణ యజమానిపై వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకొని షాప్ సీజ్ చేయాలని రైతులు డిమాండ్ చేశారు

# లగచర్ల పరిహారమే కొడంగల్ ఎత్తిపోతల భూ నిర్వాసితులకు ఇవ్వాలని మంత్రికి వినతి

మక్తల్ ,ఆగష్టు 1: లగచర్ల రైతులకు ఇస్తున్న పరిహారమే నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల భూ నిర్వాసితులకు ఇవ్వాలని భూ బాధితులు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు.

భూ బాధితుల జిల్లా అధ్యక్షులు వెంకటరామరెడ్డిఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌కు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కాట్రేపల్లి నుంచి నారాయణపేట జిల్లాలోని కాన్కుర్తి గ్రామం వరకు ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.

ఈ ఎత్తిపోతల వల్ల భూముల కోల్పోతున్న రైతులకు, మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించిన తర్వాతనే, భూ సేకరణ చేపట్టాలని మరోమారు మంత్రిని కోరారు. అధికారులు రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా, రైతులకు తెలియకుండానే రైతుల పొలాల్లోకి వచ్చి సర్వేలు చేయడం, రైతుల వద్ద అవార్డు కాపీలపై బలవంతంగా సంతకాలు చేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో చేపడుతున్న పారిశ్రామిక కారిడార్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఏ విధంగా పరిహారం చెల్లిస్తున్నారో, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయే రైతన్నలకు సైతం అదే విధంగా పరిహారం అందించాలని కోరారు.

మంత్రి స్పందిస్తూ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు తప్ప, స్పష్టమైన పరిహారంపై ఎలాంటి హామీ ఇవ్వలేదని వాపోయారు.



లోక్‌సభలో పదో రోజూ ఆగని ఆందోళనలు.. సోమవారానికి వాయిదా

న్యూఢిల్లీ,ఆగష్టు 1:పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై 10 రోజులవుతున్నా లోక్‌సభ లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగాయి. బీహార్ లో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. స్పీకర్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ప్రతిపక్ష సభ్యులు పట్టించుకోకపోవడంతో సభను ముందుగా మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత 2 గంటల వరకు వాయిదా వేశారు.

మధ్యాహ్నం 2 గంటలకు లోక్‌సభ తిరిగి ప్రారంభమైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించలేదు. ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కంటిన్యూ చేశారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రత్యేక చర్చ చేపట్టాలని నినాదాలు చేశారు. దాంతో స్పీకర్ ఓంబిర్లా సభను సోమవారానికి వాయిదా వేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ పునఃప్రారంభం కానుంది.

అయితే లోక్‌సభలో 10వ రోజూ కూడా ఎలాంటి చర్చ జరగకపోయినా కేంద్ర ప్రభుత్వం మాత్రం మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో రిప్రజెంటేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఇన్ అసెంబ్లీ కాన్‌స్టిట్యూన్సీస్ ఆఫ్ ద స్టేట్ గోవా బిల్లు - 2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు - 2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు - 2024 ఉన్నాయి.

# సైబర్ నేరగాళ్ల చేతిలో రూ.23 వేల కోట్లు నష్టపోయిన భారతీయులు

హైదరాబాద్, ఆగష్టు 1:భారత పౌరులు 2024 ఏడాదికిగాను సైబర్ నేరగాళ్ల చేతిలో మొత్తం రూ.23 వేల కోట్లు నష్టపోయారు. ఢిల్లీ కి చెందిన మీడియా, టెక్ కంపెనీ డాటా లీడ్స్ తన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు భారతీయులు ఈ ఏడాది రూ.1.2 లక్షల కోట్లు మోసపోయారని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తెలిపింది.

2024లో సైబర్ నేరగాళ్ల చేతిలో భారతీయులు పోగొట్టుకున్న సొమ్ము 2023లో పోగొట్టుకున్న సొమ్ముతో పోల్చితే మూడింతలు ఎక్కువని, అదే సమయంలో 2023లో ఇండియన్స్ మోసపోయిన సొమ్ముతో పోల్చితే 10 రెట్లు ఎక్కువని డాటాలీడ్ వెల్లడించింది. 2023లో సైబర్ క్రిమినల్స్ భారతీయుల నుంచి రూ.7,465 కోట్లు దోచుకున్నారని, 2022లో రూ.2,306 కోట్లు దోపిడీ చేశారని తెలిపింది.

సైబర్ నేరాలకు సంబంధించి 2024లో మొత్తం 20 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయని డాటాలీడ్స్ ప్రకటించింది. 2023లో నమోదైన 15.6 లక్షల ఫిర్యాదులతో పోల్చుకుంటే ఇది చాలా ఎక్కువ అని పేర్కొంది. ఇక 2019లో నమోదైన సైబర్ క్రైమ్స్ ఫిర్యాదులతో పోల్చుకుంటే 2024లో నమోదైన ఫిర్యాదులు 10 రెట్లు ఎక్కువని తెలిపింది.







శుక్రవారం నవతెలంగాణ పదో వార్షికోత్సవం లో మాట్లాడుతున్న సిపిఐ(ఎం) పోలీట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు.. ఫొటోలో సమాచార శాఖ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక, సిపిఐ(ఎం ) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులు.

# ప్రపంచ మానవాళిని వెంటాడుతున్న పెనుముప్పులు

నేటి 8.2 బిలియన్ల ప్రపంచ జనాభా డిజిటల్ ఏఐ యుగంలో మునిగి తేలుతున్నాడు. నవ్య మానవుడు డిజిటల్ వెలుగు జిలుగుల్లో ప్రతిసృష్టి చేస్తున్నానని విర్రవీగుతున్నాడు. తన అతి తెలివికి తానే మురిసి పోతూ, అన్నింటినీ జయిస్తున్నానని గర్వపడుతున్నాడు. మనిషి ఆశకు హద్దులు ఉండడం లేదు. నరుడి దురాశలు, అనాలోచిత కార్యాలతో తన బొందను తానే తవ్వుకుంటున్నారు. తాను కూర్చున్న భూమాత ఒడిని కలుషితం చేస్తూ నరికి వేస్తున్నాడు. నేటి లాభం కోసం రేపటి తరాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాడు. తన చెడు చేతలతో భూమిని సహితం నష్టపరుస్తున్నాడు. నవ్య నరుడి విచక్షణారహిత చేష్టలతో పలు ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నాడు.

మానవాళి ఎదుర్కోనున్న పలు ప్రమాదకర సవాళ్లు:

నేడు ప్రపంచ మానవాళితో పాటు భూమి సహితం పలు సవాళ్లను, ముప్పుల ముంగిట్లో నిలబడి ఉన్నది. ప్రతికూల వాతావరణ మార్పులు, పర్యావరణ కాలుష్యం, జీవ వైవిధ్యానికి విఘాతం, నీరు–ఆహార కొరత, భూతాపం, మహమ్మారి వేటలు, అదిక జనాభా, మానవీయ సంక్షోభాలు, ఉగ్రవాదం, తెలియని లేదా ఊహించని ప్రమాదాలు, కరోనల్ మాస్ ఎజెక్షన్స్, అనవసర యుద్ధాలు, ప్రమాదకర అంటువ్యాధులు లాంటివి రానున్న తరాలకు మాత్రమే కాకుండా భూగ్రహానికి కూడా ముప్పుగా పరిగణించనున్నాయి.

ప్రతికూల వాతావరణ మార్పులు – భూతాపం :

ఐరాస నివేదిక ప్రకారం పారిశ్రామిక విప్లవం ముందుతో పోల్చితే నేడు భూమి సగటు ఉష్ణోగ్రతలు 1.1 డిగ్రీల వరకు పెరిగినట్లుగా గమనించారు. గాలిలో కార్బన్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్స్, మిథేన్, ఓజోన్, నీటి ఆవిరి లాంటి గ్రీన్ హౌజ్ లేదా హరిత గృహ వాయువుల పరిమాణం పెరగడంతో ఉష్ణోగ్రతలు కూడా పెరగడం ప్రారంభమైంది. ఈ విధంగా గ్రీన్ హౌజ్ వాయువుల కారణంగా భూమి ఉష్ణోగ్రతలు భారీగా పెరగడాన్ని "భూతాపం" లేదా "గ్లోబల్ వార్మింగ్" అని పిలవడంతో పాటు ఇలాంటి ప్రక్రియను "హరిత గృహ ప్రభావం" లేదా "గ్రీన్ హౌజ్ ఎఫెక్ట్" అని పేర్కొనడం గమనార్హం.

పర్యావరణ కాలుష్యం లేదా విధ్వంసం:

ప్రకృతి అందించిన సహజ స్వచ్ఛమైన గాలి, నీరు, నేలను నవ్య నరుడు గరళంగా మార్చుతున్నాడు. మహానగరాల్లో గాలి పూర్తిగా విషతుల్యంగా మారుతోంది. పిఎం2.5 (పార్టిక్యులేట్ మ్యాటర్2.5) విలువలు పరిమితులకు మించి నాలుగు రెట్లు అధికంగా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధరణికి సంబంధించిన ఎనిమిదిలో ఏడు అంశాలు పరిమితులను దాటి నమోదు కావడం ఓ ప్రమాద హెచ్చరికగా అర్థం చేసుకోవాలి. గాలి, నేల, నీరు కలుషితం కావడంతో జీవకోటి ఆరోగ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోయింది. సహజ వనరులు పలుచబడుతున్నాయి. పలు రకాల కాలుష్య మేఘాలు కమ్ముకొని, ధరణికి దడ పుట్టిస్తున్నాయి.

జీవ వైవిధ్యం విచ్ఛిన్నం కావడం:

అడవుల నరికివేత, కార్చిచ్చులు, వన్యప్రాణుల అక్రమ వేట, జీవుల ఆవాసాల విచ్ఛిన్నం లాంటి పలు కారణాలతో పలు జీవజాతులు అంతరించే ప్రమాదం ఏర్పడింది. అంచనాల ప్రకారం గత కొన్ని శతాబ్దాల్లో దాదాపు 42,000 జాతులు అంతరించే ప్రమాదంలో ఉన్నాయని, వాటిని కాపాడితేనే జీవ వైవిధ్య సమతాస్థితి బాగుంటుందని నిపుణులు సూచిస్తున్నారు. గత దశాబ్ద కాలంలో దాదాపు 467 జాతులు అంతరించి ఉండవచ్చని అంటున్నారు.

నీటి కొరత, ఆహార అభద్రత రానున్న కాలంలో మరింత పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ప్రతికూల వాతావరణం కారణంగా వరదలు, సునామీలు, కరువులు లాంటివి మానవాళిని, జీవకోటిని వణికిస్తున్నాయి. భూతాపం పెరిగిపోతున్న వేళ వ్యవసాయ ఉత్పత్తులు తగ్గుతూ, కరువు కాటకాలు పెరుగుతాయి. జీవ వైవిధ్యం దెబ్బతినడంతో కరోనా లాంటి మహమ్మారులు రెచ్చిపోతాయి. ప్రజారోగ్యం దెబ్బతింటుంది. నడమంత్రపు నరుడి దురాశకు సహజ వనరులు తరిగి పోతున్నాయి. గత కొంత కాలంగా కొనసాగుతున్న రష్యా–ఉక్రెయిన్, ఇజ్రాయిల్–పాలస్తీనా యుద్ధాలతో పాటు పలు మానవీయ సంక్షోభాలు కూడా మానవ మనుగడను వేలెత్తి చూపుతున్నాయి.

–డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# పదమూడు జిల్లాల్లో మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు మంత్రిమండలి ఆమోదం

న్యూఢిల్లీ,ఆగష్టు 1:మార్గం సామర్థ్యాన్ని పెంచినందువల్ల రాకపోకలు చెప్పుకోదగ్గ స్థాయిలో పుంజుకొని, భారతీయ రైల్వేల కార్యకలాపాల నిర్వహణ సామర్థ్యం మెరుగుపడుతుంది. రైల్వేలు అందిస్తున్న సేవలను ప్రజలు మరింత ఎక్కువగా ఉపయోగించుకోగలుగుతారు. మల్టి–ట్రాక్ కు సంబంధించిన ఈ ప్రతిపాదనలు రైల్వే కార్యకలాపాలను సువ్యవస్థీకరించడంతో పాటు రద్దీ సమస్యను పరిష్కరిస్తాయి.

ఆయా ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తే తద్వారా ఆ ప్రాంతాల ప్రజలు స్వావలంబనను సాధించుకోవడానికి దోహదపడి నవ భారతావని వైపు అడుగులు పడతాయన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను ఈ ప్రాజెక్టులు సాకారం చేయనున్నాయి. ఈ ప్రాజెక్టుల కారణంగా ఆయా ప్రాంతాల్లో ఉద్యోగావకాశాలతో పాటు స్వయంఉపాధి అవకాశాలు కూడా అందివస్తాయి.

సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకొని, ఆసక్తిదారులతో సంప్రదింపులు నిర్వహించడం ద్వారా బహుళ విధ సంధానాన్ని, ఆధునిక వస్తు రవాణా వ్యవస్థను ఇప్పటి కంటే అభివృద్ధిచేయడంపై పీఎం–గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌లో దృష్టిని కేంద్రీకరించింది. ఈ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ప్రస్తుతం ఈ ప్రాజెక్టులను ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టులు ప్రయాణికులకే కాక వస్తువులు, సేవల రవాణాకు కూడా ఎలాంటి అసౌకర్యం ఎదురవని సంధానాన్ని ఈ ప్రాజెక్టులు సమకూరుస్తాయి.

ఈ 4 ప్రాజెక్టులను మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశా, జార్ఖండ్‌లకు చెందిన 13 జిల్లాల పరిధిలో అమలుచేస్తారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్ స్థాయి సుమారు 574 కి.మీ. మేర విస్తరిస్తుంది.

ప్రతిపాదిత మల్టి–ట్రాకింగ్ ప్రాజెక్టు దాదాపుగా 2,309 గ్రామాలకు సంధాన సదుపాయాన్ని పెంచుతుంది. ఈ గ్రామాల్లో సుమారు 43 లక్షల 60 వేల మంది నివసిస్తున్నారు.

ఈ మార్గాలు బొగ్గు, సిమెంటు, క్లింకర్, జిప్సమ్, ఫ్లయ్ యాష్, కంటెయినర్లు, వ్యవసాయ వస్తువులతో పాటు పెట్రోలియం ఉత్పత్తులు వగైరా సరకుల రవాణాకు అత్యంత కీలకం. సామర్థ్యాన్ని పెంచే పనులను పూర్తి చేస్తే అదనంగా ఒక్కో సంవత్సరంలోనూ 95.91 మిలియన్ టన్నుల (ఎంటీపీఏ) సరకు రవాణాకు మార్గం సుగమం అవుతుంది. మనకున్న రవాణా సాధనాల్లో రైల్వేలు పర్యావరణ అనుకూలమైనవీ, ఇంధనాన్ని ఆదా చేసేవీ కావడంతో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన లక్ష్యాలను సాధించడంలో, దేశ ఆధునిక వస్తు రవాణా వ్యవస్థ సంబంధిత ఖర్చును కుదించడంలో రైల్వే శాఖ తోడ్పడనుంది. చమురు దిగుమతులు 16 కోట్ల లీటర్ల మేరకు, కర్బన ఉద్గారాలు 515 కోట్ల కేజీల మేరకు తగ్గుతాయి. ఇది 20 కోట్ల మొక్కలను సంరక్షించడంతో సమానం.

# ఏపీకి భారీ వర్షాల హెచ్చరిక!

అమరావతి, ఆగష్టు 1:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసింది. నేటి నుండి 7 వరకు ఏడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు , ఉరుములు, బలమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ శుక్రవారం అంచనా వేసింది. ఆగస్టు 1 నుండి 5 వరకు ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ , యానాం, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ , రాయలసీమలో గంటకు 50 కి.మీ వేగంతో ఉరుములు, మెరుపుల తో కూడిన వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

"ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది" అని అమరావతిలోని వాతావరణ కేంద్రం నుండి ఒక ప్రకటన తెలిపింది. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అయితే ఈ వారం అంతా అన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, ఈదురుగాలులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది.

రాష్ట్ర తీరప్రాంతం, అంతర్గత ప్రాంతాల్లో గంటకు 50 కి.మీ వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశముంది. అనేక వివిక్త ప్రదేశాలలో స్థానిక వాతావరణ అవాంతరాలు ఉంటాయని అంచనా. ఆంధ్రప్రదేశ్, యానాం మీదుగా పశ్చిమ, వాయువ్య దిశల నుండి దిగువ ఉష్ణమండల గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని వలన వర్షపాతంకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డాయి.

# పోలీసు కానిస్టేబుల్ ఫలితాలు రిలీజ్



అమరావతి, ఆగష్టు 1: ఏపీలో పోలీసు కానిస్టేబుళ్ల తుది ఫలితాలు విడుదలయ్యాయి. మంగళగిరి లోని డీజీపీ ఆఫీసు లో హోంమంత్రి అనిత శుక్రవారం ఉదయం ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. అభ్యర్థులు తమ లాగిన్ వివరాలు ఉపయోగించి తుది ఫలితాల స్కోర్ కార్డులు చూడవచ్చు. కాగా, ఏపీలో 6100 కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయడానికి 2022 జనవరి 22న ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించారు.

రాష్ట్రంలో మొత్తం 5,09,579 మంది అభ్యర్థులు కానిస్టేబుల్ పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. అందులో 5,03,487 మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోగా.. 4,58,219 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత మార్కులను ఓసీలకు 40 శాతం, బీసీలకు 35, ఎస్సీ, ఎస్టీ, ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు 30 శాతంగా నిర్ణయించారు.

**ఫలితాలు ఇలా చెక్ చేసుకోండి:**

https://slprb.ap.gov.in/ వెబ్ సైట్ ఓపెన్ చేయాలి.

అందులో AP Police Constable Final Result 2025 లింకుపై క్లిక్ చేయాలి.

అది లాగిన్ పేజీలో మీ రోల్ నంబర్ రిజిస్ట్రేషన్ నంబర్ పుట్టిన తేదీ పాస్‌వర్డ్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత మీ ఫలితాలు స్క్రీన్ పై కనిపిస్తాయి.

# రూ. 2,000 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వ పథకం "గ్రాంట్ ఇన్ ఎయిడ్ టు నేషనల్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ " (ఎన్‌సీడీసీ)కు కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ,ఆగష్టు 1:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం "గ్రాంట్ ఇన్ ఎయిడ్ టు నేషనల్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్సీడీసీ) ' పథకానికి ఆమోదం తెలిపింది. ఈ కేంద్ర ప్రభుత్వ పథకాన్ని రూ. 2,000 కోట్ల వ్యయంతో 2025-26 నుంచి 2028-29 వరకు నాలుగేళ్ల కాలానికి (ఏటా రూ. 500 కోట్లు) అమలు చేయనున్నారు.

2025-26 నుంచి 2028-29 వరకు అందించే రూ.2000 కోట్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్ తో ఈ సంస్థ బహిరంగ మార్కెట్ నుంచి నాలుగేళ్ల లో రూ.20,000 కోట్ల నిధులను సమీకరిస్తుంది. సహకార సంఘాలు కొత్త ప్రాజెక్టుల ఏర్పాటు/ ప్లాంట్ల విస్తరణకు రుణాల మంజూరీకి, సంస్థల నిర్వహణ మూలధన అవసరాలను తీర్చేందుకు ఎన్‌సీడీసీ ఈ నిధులను ఉపయోగిస్తుంది.

ఆర్థిక ఇబ్బందులు:

ప్రభుత్వం నుంచి బడ్జెట్ మద్దతు రూపేణా 2025-26 నుంచి 2028-29 వరకు ఎన్‌సీడీసీకి రూ. 2,000 కోట్ల (ఏటా రూ. 500 కోట్లు) గ్రాంటును భారత ప్రభుత్వం అందిస్తుంది. దీంతో ఎన్సీడీసీ నాలుగేళ్లలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.20,000 కోట్లు సమీకరించే అవకాశం కలుగుతుంది.

ప్రయోజనాలు:

పాడి, పశుసంవర్ధక, మత్స్య, చక్కెర, జౌళి, ఫుడ్ ప్రాసెసింగ్, స్టోరేజీ, కోల్డ్ స్టోరేజీ, కార్మిక, మహిళా నేతృత్వంలోని సంఘాలు సహా వివిధ రంగాల్లో ఉన్న 13,288 సహకార సంఘాల్లో ఉన్న దాదాపు 2.9 కోట్ల మంది సభ్యులు లబ్ధి పొందే అవకాశముంది.

అమలు వ్యూహం, లక్ష్యాలు:

నిధుల పంపిణీ, పరిశీలన, ప్రాజెక్టు అమలును పర్యవేక్షించడం, నిధుల ద్వారా పంపిణీ చేసిన రుణాల రికవరీ కోసం.. ఈ పథకానికి అమలు సంస్థగా ఎన్సీడీసీ వ్యవహరిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా, లేదా నిర్ణీత మార్గదర్శకాల మేరకు నేరుగా సహకార సంఘాలకు ఎన్సీడీసీ రుణాలు ఇస్తుంది. ఎన్సీడీసీ ప్రత్యక్ష నిధుల మార్గదర్శక ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న సహకార సంఘాలను.. ఆమోదయోగ్యమైన సెక్యూరిటీ, లేదా రాష్ట్ర ప్రభుత్వ హామీ ద్వారా నేరుగా ఆర్థిక సాయమందించేందుకు పరిగణనలోకి తీసుకుంటారు.

ఎన్సీడీసీ సహకార సంఘాలకు రుణాలను అందిస్తుంది. వివిధ రంగాల్లో ప్రాజెక్టు కేంద్రాల ఏర్పాటు/ ఆధునికీకరణ/ సాంకేతిక ఉన్నతీకరణ/ విస్తరణ కోసం దీర్ఘకాలిక రుణాన్ని, అలాగే వర్తకాన్ని లాభదాయకంగానూ సమర్థంగానూ నడిపించేందుకు నిర్వహణ మూలధనాన్ని ఎన్సీడీసీ అందిస్తుంది.

ప్రభావం, ఉపాధి కల్పన సామర్థ్యం:

ఈ సహకార సంఘాలకు అందించే నిధులు ఆదాయాన్ని సృష్టించే మూలధన ఆస్తుల సమీకరణకు ఉపయోగపడుతుంది. అలాగే, నిర్వహణ మూలధన రూపంలో సహకార సంఘాలకు అవసరమైన ఆర్థిక చేయూతను అందిస్తుంది.

ఆర్థిక ప్రయోజనాలే కాకుండా.. సామాజిక–ఆర్థిక అంతరాలను పరిష్కరించడానికి, శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి సహకార సంఘాలు ముఖ్య సాధనాలు. వాటి ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక భద్రతా సూత్రాలు ఇందుకు ఎంతగానో దోహదపడతాయి.

సామర్థ్యాభివృద్ధి, ఆధునికీకరణ, వివిధ రకాల కార్యకలాపాలను చేపట్టడం, వాటి లాభదాయకతను పెంచడంతోపాటు ఉత్పాదకతను పెంచేలా వాటిని ఉపయోగించుకోవడం, సభ్యులుగా ఉన్న రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తూ ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పించడం... రుణ లభ్యత ద్వారా ఇలాంటి అనేక అంశాల్లో సహకార సంఘాలకు చేయూత లభిస్తుంది.

అంతేకాకుండా, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం టర్మ్ రుణాలు కూడా వివిధ నైపుణ్యాలున్నవారికి విస్తృతమైన ఉపాధి అవకాశాలను అందిస్తాయి.

భారత ఆర్థిక వ్యవస్థకు సహకార రంగం ఎంతగానో దోహదపడుతోంది. గ్రామీణ రంగంలో సామాజిక, ఆర్థిక అభ్యున్నతి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉద్యోగాల కల్పనలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

దేశంలోని అన్ని రంగాల్లో ఆయా ఉత్పత్తులకు సంబంధించి సహకార రంగం గణనీయంగా దోహదపడుతుంది. రుణాలు, బ్యాంకింగ్, ఎరువులు, చక్కెర, పాడి, మార్కెటింగ్, వినియోగ వస్తువులు, చేనేత, హస్తకళలు, మత్స్య పరిశ్రమ, గృహనిర్మాణం సహా అనేక రకాల కార్యకలాపాలను దేశంలోని సహకార సంఘాలు నిర్వహిస్తున్నాయి. భారత్‌లో 8.25 లక్షలకు పైగా సహకార సంఘాలుండగా, వాటిలో 29 కోట్లకు పైగా సభ్యులున్నారు. 94 శాతం మంది రైతులకు ఏదో ఒక రూపంలో సహకార సంఘాలతో అనుబంధం ఉంది.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బలమైన సామాజిక–ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న పాడి, పౌల్ట్రీ, పశువులు, చేపల పెంపకం, చక్కెర, వస్త్రం, ప్రాసెసింగ్, నిల్వ, కోల్డ్ స్టోరేజీ, కార్మిక సహకార సంఘాలు, మహిళా సహకార సంఘాల వంటి బలహీన రంగాలకు దీర్ఘకాలిక, నిర్వహణ మూలధన రుణాల మంజూరు ద్వారా అండగా నిలవడం అత్యావశ్యకం.

# గోవింద్‌తండాలో భూ వివాదమై పత్తి పంట ధ్వంసం

ఖమ్మం, ఆగస్టు 1: ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గోవింద్‌తండాలో భూమి వివాదమై పత్తి పంటను ధ్వంసం చేసిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం.. గోవింద్‌తండాకు చెందిన బర్మావత్ భద్రు, బర్మావత్ రాందాస్ వరసకు సోదరులు. 1998 సంవత్సరంలో బర్మావత్ భద్రు తనకు ఉన్న రెండు ఎకరాల్లో కుటుంబ అవసరాలకు ఒక ఎకరాన్ని బర్మావత్ రాందాస్‌కు అమ్మాడు. దానికి సంబంధించి సాదాబైనామా సందర్భంగా పట్టా చేయించుకోవాటానికి లింక్ డ్యాకుమెంట్ కావాలని భద్రును రాందాస్ కోరాడు. దీంతో భద్రు తాను గతంలో కొనుగోలు చేసిన 2 ఎకరాల లింక్ డాక్యుమెంట్ ఇచ్చాడు. ఇదే అదనుగా చేసుకున్న రాందాస్ ఆ లింక్ డాక్యుమెంట్‌తో తాను కొనుగోలు చేసిన ఎకరంతో పాటు భద్రుకు చెందిన ఎకరం భూమిని కూడా తన పేరుపై పట్టా చేయించుకున్నాడు. రైతు బంధు సైతం పొందుతున్నాడు.

గ్రామంలో ఎవరితోనూ సఖ్యతగా ఉండని భద్రు ఆ ఊరి నుండి వెళ్లి వక్క గ్రామం చీమలవారిగూడెంలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో బర్మావత్ భద్రు సాగుచేస్తున్న భూమిపై హక్కు తనకే ఉందని ఎవరూ లేని సమయంలో రాందాస్ గురువారం రాత్రి పత్తి పంటను ట్రాక్టర్‌తో ధ్వంసం చేసి పరారయ్యాడు. భద్రు ఫిర్యాదు మేరకు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్ఐ బైరు గోపి ధ్వంసమైన పంటను పరిశీలించారు.

## ఆగస్టు 2న వారణాసిలో ప్రధాని పర్యటన

# వారణాసిలో దాదాపు రూ.2200 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

న్యూఢిల్లీ,ఆగష్టు 1:ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో దాదాపు రూ. 2200 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆగస్టు 2న ఉదయం 11 గంటలకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆయన సభనుద్దేశించి ప్రసంగిస్తారు.

వారణాసిలో సమగ్ర పట్టణాభివృద్ధి, సాంస్కృతిక పునరుజ్జీవనం, మెరుగైన రవాణా సదుపాయం, జీవన ప్రమాణాలను పెంపొందించడం లక్ష్యంగా.. మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య రక్షణ, పర్యాటకం, పట్టణాభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం వంటి వివిధ రంగాల్లో ఈ ప్రాజెక్టులు ఉపయోగపడతాయి.

వారణాసిలో రోడ్డు రవాణాను మెరుగుపరచడం లక్ష్యంగా.. పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. వారణాసి – భదోహి రహదారి, ఛితౌని– షూల్ టంకేశ్వర్ రహదారి విస్తరణ పనులనూ, మోహన్ సరాయ్ ? అదల్‌పురా రోడ్డులో రద్దీని తగ్గించడం కోసం హర్‌దత్‌పూర్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిని ఆయన ప్రారంభిస్తారు. దల్మండి, లహర్తారా–కొట్వా, గంగాపూర్, బాబత్‌పూర్ వంటి వివిధ గ్రామీణ, పట్టణ కారిడార్లలో సమగ్ర రహదారి విస్తరణ, అభివృద్ధి పనులకు, అలాగే లెవెల్ క్రాసింగ్ 22సీ, ఖలీస్‌పూర్ యార్డ్ వద్ద రైల్వే ఓవర్‌బ్రిడ్జిలకు ఆయన శంకుస్థాపన చేస్తారు.

ఈ ప్రాంతంలో విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేలా.. స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టు కింద వివిధ పనులకు రూ. 880 కోట్లకు పైగా వ్యయంతో భూగర్భంలో విద్యుత్ మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు.

పర్యాటకానికి ఊతమిచ్చేలా.. నదీతీరాల్లోని 8 కచ్చా ఘాట్లు, కాళికా ధామ్‌లో అభివృద్ధి పనులు, రంగీల్ దాస్ కుటియా, శివపూర్ వద్ద చెరువు, ఘాట్ సుందరీకరణ, దుర్గాకుండ్ పునరుద్ధరణ, నీటి శుద్ధీకరణ పనులను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. కర్దమేశ్వర మహాదేవ్ ఆలయ పునరుద్ధరణ పనులు, అనేక స్వాతంత్ర్య సమరయోధుల జన్మస్థలమైన కార్ఖియాన్ అభివృద్ధి, సారనాథ్, రిషి మాండ్వి, రాంనగర్ జోన్లలో సిటీ ఫెసిలిటీ కేంద్రాలు, లామాహిలోని మున్షీ ప్రేమ్‌చంద్ పూర్వీకుల ఇంటి పునరుద్ధరణ, దానిని మ్యూజియంగా తీర్చిదిద్దడం తదితర పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. కాంచన్‌పూర్‌లో ఓ అర్బన్ మియావాకి ఫారెస్ట్ అభివృద్ధికీ, అలాగే షహీద్ ఉద్యాన్, 21 ఇతర పార్కుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు.

సాంస్కృతిక ప్రాధాన్యం ఉన్న ముఖ్య జల వనరులను సంరక్షణ కోసం.. రామ్‌కుండ్, మందాకిని, సంకుల్‌ధార, తదితర కుండ్‌లలో నీటి శుద్ధి, నిర్వహణ పనులకూ.. వాటితోపాటు నాలుగు తేలియాడే పూజా వేదికల ఏర్పాటుకూ ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సదుపాయం కల్పించడం కోసం జల్ జీవన్ మిషన్ కింద 47 గ్రామీణ తాగునీటి పథకాలను కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

అందరికీ అత్యుత్తమ విద్యను అందించాలన్న లక్ష్యాన్ని బలోపేతం చేసే దిశగా మున్సిపల్ సరిహద్దుల్లో ఉన్న 53 పాఠశాల భవనాల పునరుద్ధరణ పనులను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. కొత్త జిల్లా గ్రంథాలయ నిర్మాణంతోపాటు జఖిని, లాల్‌పూర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పునరుద్ధరణ సహా అనేక విద్యా ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేస్తారు.

మహామన పండిత మదన్ మోహన మాలవ్య క్యాన్సర్ సెంటర్, హోమీ భాభా క్యాన్సర్ ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీ, సీటీ స్కాన్ సదుపాయాలు సహా అధునాతన వైద్య పరికరాలతో చికిత్స కేంద్రాలను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఇది ఆరోగ్య మౌలిక సదుపాయాలకు ఎంతగానో ఊతమిస్తుంది. హోమియోపతి కళాశాల, ఆస్పత్రికి కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు. అంతేకాకుండా, ఓ జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని, అనుబంధంగా శునకాల సంరక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభిస్తారు.

వారణాసిలో ప్రపంచ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేలా.. డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ హాకీ క్రీడా వేదికను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఇవే కాకుండా రాంనగర్‌లోని ప్రాదేశిక సాయుధ రక్షక భట నిలయం (పీఏసీ)లో 300 మంది సామర్థ్యం గల హాలును ప్రారంభించడంతోపాటు క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూఆర్‌టీ) బ్యారక్‌లకు శంకుస్థాపన చేస్తారు.

పీఎం–కిసాన్ 20వ విడతను కూడా ప్రధానమంత్రి విడుదల చేస్తారు. రైతు సంక్షేమం దిశగా ఇదొక ముఖ్యమైన ముందడుగు. దేశవ్యాప్తంగా 9.7 కోట్లకు పైగా రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.20,500 కోట్లకు పైగా నేరుగా బదిలీ చేస్తారు. దీంతో ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి చేసిన మొత్తం చెల్లింపులు రూ. 3.90 లక్షల కోట్లు దాటినట్లు అవుతుంది.

కాశీ సంసద్ ప్రతియోగిత కింద.. స్కెచింగ్, చిత్రలేఖనం, ఫొటోగ్రఫీ, ఖేల్ కూద్ ప్రతియోగిత, జ్ఞాన ప్రతియోగిత, రోజ్‌గార్ మేళా సహా వివిధ కార్యక్రమాలు, పోటీల కోసం నమోదు పోర్టలును కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. వివిధ దివ్యాంగజనుల, వృద్ధులకు 7,400 కు పైగా సహాయక పరికరాలను ప్రధానమంత్రి పంపిణీ చేస్తారు.

# అనిల్ అంబానీకి ఈడీ సమన్లు..

న్యూఢిల్లీ,ఆగష్టు 1:ఒకప్పుడు దేశంలోనే దిగ్గజ వ్యాపారవేత్తగా, అపర కుబేరుడిగా వెలుగొందిన అనిల్ అంబానీ (ఒనితిశ్రీ ఒఎజీనితి) కి వరుస షాకులు తగులుతున్నాయి. రిలయన్స్ (ఖీవశ్రీతిజీనిఇవ) అనిల్ ధీరూబాయ్ అంబానీ గ్రూప్ అధినేత ఇప్పుడు ఇబ్బందుల్లో ఉన్నారు. ఇటీవల రూ. 17వేల కోట్ల విలువైన లోన్ ఫ్రాడ్ కేసుకు సంబంధించి.. అనిల్ అంబానీకి చెందిన పదులకొద్దీ కంపెనీలపై దాడులు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా ఆయనకు సమన్లు జారీ చేసింది. ఈనెల 5న ఢిల్లీ లోని ఈడీ ప్రధాన కార్యాలయానికి విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

ఇందులో భాగంగానే.. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఆయన వాంగ్మూలం రికార్డ్ చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద.. ముంబైలో అనిల్ అంబానీకి చెందిన దాదాపు 50కంపెనీల్లో ఈడీ సోదాలు చేసింది. కీలక డాక్యుమెంట్లు, హార్డ్ డిస్క్ వంటివి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.





# సింగపూర్ పర్యటన విజయవంతం.. స్టీల్ & డేటా హబ్‌గా ఏపీ !

అమరావతి, ఆగష్టు 1: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన సింగపూర్ పర్యటన విజయవంతమైందని రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. రూ. 45,000 కోట్ల పెట్టుబడులపై సంతకాలు జరిగాయని, ఇవన్నీ అమలు దశలో ఉన్నాయని ఆయన వెల్లడించారు. గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడిన లోకేశ్, ఈ పర్యటన సందర్భంగా టీడీపీ ప్రభుత్వం కొత్త పెట్టుబడులను ఆకర్షించడంలో విజయం సాధించిందని అన్నారు.

దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్, డేటా సెంటర్లు ఏపీకి

నారా లోకేశ్ మాట్లాడుతూ.., "ఈ పర్యటన సందర్భంగా మేము కేవలం అవగాహన ఒప్పందాలపై సంతకం చేయలేదు. నేరుగా ఆచరణలోకి వచ్చే ప్రతిపాదనలను తీసుకువచ్చాము. ప్రతి ఒప్పందం పూర్తిగా అమలు దశకు చేరనుంది. ఇది మాటల వ్యవహారం కాదు.. నిజమైన అభివృద్ధి వైపు ఒక అడుగు" అని ఆయన అన్నారు.

ఈ పెట్టుబడులలో ప్రముఖ కంపెనీ ఆర్సెలర్ మిట్టల్ కూడా ఉందని మంత్రి అన్నారు. "మేము జూమ్ కాల్ ద్వారా ఆర్సెలర్ మిట్టల్‌ను ఆహ్వానించాము. త్వరలో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌తో పాటు అధునాతన డేటా సెంటర్లను ఏపీలో ఏర్పాటు చేస్తాము" అని ఆయన అన్నారు. ఇది రాష్ట్రానికి భారీ ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక వృద్ధిని తెస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

జగన్ పాలనలో ఏపీ బ్రాండ్ నాశనం

జగన్ పాలనపై తీవ్ర విమర్శలు చేసిన లోకేశ్, "గత ఐదేళ్లలో ఏపీ బ్రాండ్ విలువ పూర్తిగా తగ్గిపోయింది. అప్పట్లో సింగపూర్ ప్రభుత్వం అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామనగా, జగన్ ప్రభుత్వం అగ్రగామి ఆలోచనలను పక్కన పెట్టి ఒప్పందాలను రద్దు చేసింది. పారదర్శకతకు నిలయమైన సింగపూర్‌పై అవినీతి ఆరోపణలు చేస్తూ, ఆ నమ్మకాన్ని ధ్వంసం చేశారు" అని మండిపడ్డారు. "వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఎలాంటి పెద్ద పెట్టుబడులు రాలేదు. కానీ కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల్లోనే భారీగా పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చింది. ఇది తేడా ఎలా ఉండాలో చూపిస్తోంది" అని లోకేశ్ గర్వంగా పేర్కొన్నారు.

విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తాం

టీసీఎస్‌కు విశాఖలో ఒక్కో ఎకరా భూమిని 99 పైసలకే కేటాయించామని, ఇది ఉద్యోగాల కోసం తీసుకున్న చారిత్రక నిర్ణయమని లోకేశ్ తెలిపారు. "వైసీపీ నేతలు దీనిని కోర్టుకు లాగారు. తక్కువ ధరకు భూమిని మేం హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు. టీసీఎస్‌కు ఇచ్చాం.. ఎందుకంటే అది లక్షల ఉద్యోగ అవకాశాలను తెస్తుంది. భవిష్యత్తు కోసం పెట్టిన పెట్టుబడికి ఇది మద్దతు" అని అన్నారు.

''విశాఖ నగరానికి ఐటీ రంగంలో ప్రత్యేక స్థానం కల్పించేందుకు మేం కృషి చేస్తున్నాం. ఇప్పటికే ఎఆ, ఎనిటనిబఎఐ వంటి దిగ్గజాలను ఆకర్షించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. విశాఖను దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే ఐటీ పటంలో చేర్చేందుకు నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు.

# నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి : అదనపు కలెక్టర్ రాంబాబు

నల్గొండ, ఆగష్టు 1: నీట్ పీజీ ప్రవేశ పరీక్షకి ఏర్పాట్లు పూర్తి అయినట్లు సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. శుక్రవారం కోదాడ లోని సన ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన నీట్ పీజీ పరీక్ష ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 3వ తేదీ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్ష నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఉదయం 7:00 గంటల నుండే పరీక్ష హాల్ లోకి అనుమతిస్తారని వెల్లడించారు. సన ఇంజనీరింగ్ కళాశాల నందు 50 మంది, సూర్యాపేట ఎస్ వి ఇంజినీరింగ్ కళాశాల నందు 180 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తాసీల్దార్ వాజీద్ అలీ, కాలేజీ ప్రిన్సిపాల్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లైసెన్స్ సర్వీస్ ఏరియా పరిధిలోని విశాఖపట్నం, కోస్టల్ కారిడార్, పరిసర ప్రాంతాల్లో నెట్వర్క్ నాణ్యతను పరీక్షించిన ట్రాయ్

న్యూఢిల్లీ,ఆగష్టు 1:ఆంధ్రప్రదేశ్ లైసెన్స్ సర్వీస్ ఏరియా (ఎల్ఎస్ఏ) పరిధిలోని విశాఖపట్నం నగర రహదారులు, కోస్టల్ కారిడార్ ప్రాంతాల్లో 2025 జూన్‌లో నిర్వహించిన ఇండిపెండెంట్ డ్రైవ్ టెస్ట్ (ఐడటీ) ఫలితాలను టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) విడుదల చేసింది. నగర ప్రాంతాలు, సంస్థాగత కేంద్రాలు, కోస్తా, గ్రామీణ నివాస ప్రాంతాలు లాంటి వైవిధ్యమైన వినియోగ వాతావరణంలో మొబైల్ నెట్వర్క్‌ల వాస్తవ పనితీరు ఎలా ఉంటుందో తెలుసుకొనేందుకు ఈ పరీక్షలను నిర్వహించారు. వీటిని హైదరాబాద్‌లోని ట్రాయ్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో చేపట్టారు.

2025 జూన్ 10 నుంచి 2025 జూన్ 13 వరకు ట్రాయ్ బృందాలు 342.9 కి.మీ.ల సిటీ డ్రైవ్ టెస్ట్, 3.6 కి.మీ.ల వాక్ టెస్ట్, 19 కి.మీ.ల కోస్టల్ కారిడార్ డ్రైవ్ టెస్ట్‌తో పాటు 8 హాట్ స్పాట్ ప్రాంతాల్లో సమగ్ర పరీక్షలు చేపట్టాయి. పరీక్షించిన సాంకేతికతల్లో 2జీ, 3జీ, 4జీ, 5జీ ఉన్నాయి. ఇవి వివిధ రకాల హ్యాండ్ సెట్ల సామర్థ్యాల వారీగా సేవా అనుభవాన్ని ప్రతిబింబిస్తాయి. సంబంధిత టీఎస్‌పీలకు ఐడీటీ ఫలితాలను తెలియజేశారు.

అంచనా వేసిన ప్రధాన అంశాలు:

వాయిస్ సేవలు: కాల్ సెటప్ సక్సెస్ రేట్ (సీఎస్ఎస్ఆర్), డ్రాప్ కాల్ రేట్ (డీసీఆర్), కాల్ సెటప్ టైం, కాల్ సైలెన్స్ రేటు, స్పీచ్ క్వాలిటీ (ఎంఓఎస్), కవరేజీ.

డేటా సేవలు: డౌన్లోడ్/అప్లోడ్ సామర్థ్యం, నెట్వర్క్ సేవల్లో జాప్యం, డేటా ప్రసారంలో ఆలస్యం, ప్యాకెట్ డ్రాప్ రేటు, వీడియో ప్రసారంలో ఆలస్యం. విశాఖపట్నంలో మొత్తం మొబైల్ నెట్వర్క్ పనితీరు దిగువన పేర్కొన్న విధంగా ఉంది:కాల్ సెటప్ సక్సెస్ రేటు: ఆటో సెలక్షన్ మోడ్ (5ఉ/4ఉ/3ఉ/2ఉ)లో ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్, ఆర్‌జేఐఎల్, వీఐల్ వరుసగా 99.15 శాతం, 95.55 శాతం, 99.83 శాతం, 96.83 శాతం కాల్ సెటప్ సక్సెస్ రేటు కలిగి ఉన్నాయి.

డ్రాప్ కాల్ రేటు – ఆటో సెలక్షన్ మోడ్ (5ఉ/4ఉ/3ఉ/2ఉ)లో ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్, ఆర్‌జేఐఎల్, వీఐల్ వరుసగా 0.00 శాతం, 4.66 శాతం, 0.00 శాతం, 0.34 శాతం డ్రాప్ కాల్ రేటు కలిగి ఉన్నాయి. 5జీ డేటా సేవలు: గరిష్ట సగటు డౌన్లోడ్ సామర్థ్యం 204.91 ఎంబీపీఎస్, అప్లోడ్ సామర్థ్యం 20.49 ఎంబీపీఎస్.

క్యూఓఎస్ పరామితులకు అనుగుణంగా పనితీరు:

సీఎస్ఎస్ఆర్: కాల్ సెటప్ సక్సెస్ రేటు (శాతంలో), సీఎస్టీ: కాల్ సెటప్ టైం (సెకండ్లలో), డీసీఆర్: డ్రాప్ కాల్ రేటు (శాతాల్లో), ఎంఓఎస్: మీన్ ఒపీనియన్ స్కోర్

విశాఖపట్నంలో పూర్ణా మార్కెట్, పోర్ట్ మెయిన్ రోడ్డు, జైల్ రోడ్డు, సిరిపురం జంక్షన్, ఎంవీపీ కాలనీ, పెదవాల్తేరు, చినవాల్తేరు, మద్దిలపాలెం, కైలాస గిరి, వైజాగ్ వ్యూ పాయింట్, సాగర్ నగర్ బీచ్, రుషికొండ బీచ్, ఐటీ పార్క్ బీచ్, బీచ్ రోడ్, భీమునిపట్నం, గొల్లలపాలెం, బంగాలామెట్ట, గుర్రంపాలెం, రామపురం, సూరెడ్డివానిపాలెం, పరవాడ, యెండాడ, మధురవాడ, పెందుర్తి, సింహాచలం, గాజువాక, స్టీల్ ప్లాంట్, ఎన్టీపీసీ, ఎన్ఏడీ జంక్షన్, ఎయిర్పోర్టు, నావల్ డాక్‌యార్డ్ రోడ్డు, తదితరమైన ప్రాంతాల్లో ఈ పరీక్షలు నిర్వహించారు. గాజువాక బస్ డిపో, వైజాగ్ ఆర్టీసీ బస్ కాంప్లెక్స్, రుషికొండ బీచ్, శ్రీరాం గుడి, ఏసీఏ వైజాగ్ క్రికెట్ స్టేడియం, వైజాగ్ రైల్వే స్టేషన్, వైజాగ్ స్టీల్ ప్లాంట్, వీఎంఆర్‌డీఏ కైలాస గిరి ప్రాంతాల్లో స్థిరమైన వినియోగ అనుభవాన్ని ప్రతిబింబించేలా వాస్తవ పరిస్థితులను ట్రాయ్ అంచనా వేసింది.

# బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి : ఎమ్మెల్యే సబితారెడ్డి



హైదరాబాద్, ఆగష్టు 1:గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు తెలియేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ.. గులాబీ పటిష్టతకోసం అంకితభావంతో పని చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి దిశానిర్దేశం చేశారు. చేవెళ్లకు చెందిన ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం సబితారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో నగరంలోని వారి నివాసంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగాసబితారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం సూచనల మేరకు కష్టపడిన ప్రతి నాయకుడిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.

అనునిత్యం ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారంలో ముందుండాలన్నారు. రేవంత్ సర్కార్ పాలనలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నాడు కేసీఆర్ హయాంలో జరిగిన మంచిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ హరితసేన ఇన్‌చార్జి, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పూలపల్లి పృథ్వీరాజ్, మండల నాయకులు ఎండీ.ఆసిఫ్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎండీ. సమీర్, బ్యాగరి తేజ, ఎం.చందు, లడ్డూ, రేవంత్, విజయ్, రాహుల్, అభి, ఎం.విజయ్, శివ, ఊరెళ్ల చరణ్ తదితరులు ఉన్నారు.

# ఆర్మీ స్టాఫ్ వైస్ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ పుష్పేంద్ర సింగ్ పదవీబాధ్యతల స్వీకారం

న్యూఢిల్లీ,ఆగష్టు 1:సైన్య ఉప ప్రధానాధికారి (ఆర్మీ స్టాఫ్ వైస్ చీఫ్)గా లెఫ్టినెంట్ జనరల్ పుష్పేంద్ర సింగ్ నిన్న పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకు ముందు, సైన్య ప్రధాన కార్యాలయంలో ఆపరేషనల్ లాజిస్టిక్స్–స్ట్రాటజిక్ మూవ్‌మెంట్‌కు డైరెక్టర్ జనరల్‌గా విధులు నిర్వహించారు.

జనరల్ ఆఫీసర్‌కు 1987 డిసెంబరులో పారాషూట్ రెజిమెంట్ (స్పెషల్ ఫోర్సెస్)కు చెందిన 4వ బెటాలియన్‌లో బాధ్యతలు అప్పగించారు. పుష్పేంద్ర సింగ్ లక్నో లోని లా మార్టినియర్ కళాశాల, లక్నో విశ్వవిద్యాలయాలతో పాటు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమిలో కూడా చదువుకున్నారు. 'ఆపరేషన్ పవన్', 'ఆపరేషన్ మేఘ్‌దూత్', 'ఆపరేషన్ ఆర్కిడ్'లతో పాటు 'ఆపరేషన్ రక్షక్'లకు వివిధ పదవులు చేపట్టి, తన సేవలు అందించారు.

తన 38 ఏళ్ల సుదీర్ఘ కెరియర్‌లో ఈ జనరల్ ఆఫీసర్ వివిధ కమాండ్ పదవులతో పాటు స్టాఫ్ పదవీ బాధ్యతలు నిర్వహించారు. కాశ్మీరులోయలో, నియంత్రణ రేఖ వద్ద స్పెషల్ ఫోర్సెస్ విభాగానికి నాయకత్వం వహించారు. ఆ తరువాత, వాస్తవాధీన రేఖ (లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్) వెంబడి నిర్వహించిన 'ఆపరేషన్ స్నో లెపర్డ్'లో ఓ పదాతి దళానికి, మౌంటెన్ డివిజన్‌కు కూడా నాయకత్వ బాధ్యతలను చేపట్టారు. జనరల్ ఆఫీసర్ హిమాచల్ ప్రదేశ్‌లోని కోర్‌కు చెందిన జీఓసీ (జనరల్ ఆఫీసర్ కమాండింగ్)గా ఉండి, కీలక జమ్మూ, సాంబా, పఠాన్‌కోట్ ప్రాంతాలకు బాధ్యుడిగా వ్యవహరించారు. పశ్చిమ, ఉత్తర సరిహద్దుల్లో సైన్య విధుల తీరుతెన్నులపై పుష్పేంద్ర సింగ్‌కు లోతైన అవగాహనతో పాటు గట్టి పట్టు కూడా ఉంది.

ఈయన వెల్లింగ్టన్‌లోని డీఎస్ఎస్‌సీలో ప్రతిష్ఠాత్మక స్టాఫ్ కోర్సును, సికింద్రాబాద్‌లోని సీడీఎంలో హయ్యర్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ కోర్సుతో పాటు ఐఐపీఏలో అడ్వాన్స్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్‌లో కూడా పాలుపంచుకొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో మాస్టర్‌తో పాటు, పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్‌ను అందుకున్నారు.

దేశానికి అందించిన విశిష్ట సేవకు గాను ఈ జనరల్ ఆఫీసర్‌ను అతి విశిష్ట సేవా పతకమే కాకుండా 'బార్ టూ సేనా పతకం' కూడా లభించాయి.

# ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రాస్తారోకో



మహబూబ్‌నగర్, ఆగష్టు 1: వంగూర్ మండలంలోని ఖానాపూర్‌ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని కోరుతూ విద్యార్థులు రాస్తారోకోను నిర్వహించారు. అనుగొండ రోడ్డుపై విద్యార్థులు రాస్తారోకోచేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

పాఠశాలలో 160 మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లు ఉండగా వీరిలో ఒకరు ఉన్నత విద్యకోసం సెలవు పై , మరొకరు అనారోగ్య సమస్యతో డిప్యూటేషన్‌పై ఇతర జిల్లాకు వెళ్లడంతో ఒక్కరే పనిచేస్తున్నారు. మరో ఇద్దరిని డిప్యూటేషన్‌పై పాఠశాలకు పంపినప్పటికీ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపోవడం లేదంటూ మంది విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలపేతం చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ఇవ్వడమే కాని ఉపాధ్యాయులను నియమించడంలో ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. 160 మంది విద్యార్థులకు 5గురు ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండాల్సి ఉండగా కేవలం ముగ్గురితోనే సరిపుచ్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ని క్లస్టర్ హెడ్మాస్టర్ వెంకటయ్య గౌడ్ రాస్తారోకో వద్దకు చేరుకుని తల్లిదండ్రులకు నచ్చజెప్పడంతో రాస్తారోకోను విరమించారు.

# నౌకా దళ సిబ్బంది 47వ వైస్ చీఫ్ గా బాధ్యతలు చేపట్టిన ఏవీఎస్ఎం, ఎన్ఎం గ్రహీత వైస్ అడ్మిరల్ సంజయ్ వాత్సాయన్

న్యూఢిల్లీ,ఆగష్టు 1:నౌకాదళ సిబ్బంది వైస్ చీఫ్ (వీసీఎన్ఎస్)గా ఏవీఎస్ఎం, ఎన్ఎం గ్రహీత వైస్ అడ్మిరల్ సంజయ్ వాత్సాయన్ ఆగష్టు 1న బాధ్యతలు స్వీకరించారు. అనంతరం, న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులకు నివాళులు అర్పించారు.

పుణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ 71వ కోర్సు పూర్వ విద్యార్థి అయిన వైస్ అడ్మిరల్ సంజయ్ వాత్సాయన్ భారత నౌకాదళంలో 1988 జనవరి 1న చేరారు. శతఘ్నులు, క్షిపణి వ్యవస్థల్లో నిపుణులైన ఆయన మూడు దశాబ్దాలకు పైగా ఉద్యోగ జీవితంలో విస్తృత శ్రేణిలో కమాండ్, నిర్వహణ, స్టాఫ్ అసైన్మెంట్లలో బాధ్యతలు చేపట్టారు.

నౌకాదళంలో గైడెడ్ క్షిపణి విధ్వంసక నౌక ఐఎన్ఎస్ మైసూర్, ఐఎన్ఎస్ నిశాంక్‌తో సహా వివిధ యుద్ధ నౌకల్లో కమిషనింగ్ సిబ్బందిగా, తీర భద్రతా దళానికి చెందిన ఓపీవీ ఐసీజీఎస్ సంగ్రామ్‌లో ప్రి–కమిషనింగ్ సిబ్బందిగా పనిచేశారు. ఐఎన్ఎస్ మైసూర్‌కు ఎగ్జిక్యూటివ్ అధికారిగా పనిచేశారు. కోస్ట్ గార్డు నౌక సీ – 05, క్షిపణి నౌకలు ఐఎన్ఎస్ విభూతి, ఐఎన్ఎస్ నాశక్, క్షిపణి ప్రయోగ నౌక ఐఎన్ఎస్ కుథార్, గైడెడ్ క్షిపణి వాహక నౌక ఐఎన్ఎస్ సహ్యాద్రి (కమిషనింగ్ కమాండింగ్ అధికారి) లకు నాయకత్వం వహించారు. 2020, ఫిబ్రవరిలో, తూర్పు నౌకాదళానికి ప్రధానాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. గాల్వాన్ ఘటన అనంతరం సముద్ర వాణిజ్య భద్రతను పెంపొందించేలా నిర్వహించిన వివిధ కార్యకలాపాలకు నాయకత్వం వహించారు.

వెల్లింగ్టన్‌లోని డిఫెన్స్ సర్వీసెస్ కళాశాల, గోవాలోని నేవల్ వార్ కళాశాల, ఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజీ నుంచి తన విద్యాభ్యాసం పూర్తి చేశారు. కీలకమైన వ్యూహాత్మక, విధాన ఆధారిత బాధ్యతల్లో తన ప్రతిభ కనబరిచారు. నౌకాదళ ప్రధాన కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ పర్సన్ (విధానం), డైరెక్టర్ నేవల్ ప్లాన్స్ (నిర్దిష్ట ప్రణాళిక), నౌకాదళ ప్రణాళిక ప్రిన్సిపల్ డైరెక్టర్ సహా వివిధ బాధ్యతలు నిర్వర్తించారు.

తూర్పు నావికా దళానికి నాయకత్వం వహించడానికంటే ముందు 2018 ఫిబ్రవరిలో నౌకాదళ సిబ్బంది అసిస్టెంట్ చీఫ్ (విధాన, ప్రణాళికలు)గా పదోన్నతి పొందారు. అసాధారణ నాయకత్వం, అత్యుత్తమ సేవలకు గాను 2021లో అతి విశిష్ట సేవా పతకం అందుకున్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీకి డిప్యూటీ కమాండెంట్‌గా పనిచేశారు. 2021, డిసెంబరులో తూర్పు నావికా కమాండ్ (ఈఎన్‌సీ)కు చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియామకం పొందారు. ఈ హోదాలో ఈఎన్‌సీ కార్యనిర్వాహణ సంసిద్ధత, సిబ్బంది అభివృద్ధి, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు కృషి చేశారు.

వీసీఎన్ఎస్‌గా బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఐడీఎస్ ప్రధాన కార్యాలయంలో ఆపరేషన్స్ విభాగానికి డిప్యూటీ చీఫ్ ఆఫ్ ది ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ (డీసీఐడఎస్)గా, డీసీఐడీఎస్ (విధానం, ప్రణాళికలు, సిబ్బంది అభివృద్ధి) పనిచేశారు. ఈ సమయంలో త్రివిధ దళాల్లో ఆపరేషన్ల సమన్వయం, ఏకీకరణ, సహకారాల విస్తరణ, దళాల అభివృద్ధి, స్వదేశీకరణను పెంపొందించడానికి విధానాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు.

వైస్ అడ్మిరల్ సంజయ్ వాత్సాయన్‌కు సరితతో వివాహమైంది. ఆయన కుమారుడు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఎంబీఏ పూర్తి చేశారు. కుమార్తె హ్యూమానిటీస్‌లో పట్టభద్రురాలు.

# సమిష్టిగా మహిళాభివృద్ధికి కృషి : ఏపీఎం వెంకటేశ్వర్లు

ఖమ్మం, ఆగష్టు 1:మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేయూతనిస్తుందని, దాన్ని సద్వినియోగం చేసుకుని మహిళాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని ఖమ్మం జిల్లా కారేపల్లి ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు అన్నారు. ఇప్పటి వరకు కారేపల్లి మండలానికి ఇన్‌చార్జి ఏపీఎంగా ఉన్న వెంకటేశ్వర్లు రెగ్యూలర్ ఏపీఎంగా ఉత్తర్వులు అందుకోవడంతో ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు స్పందిస్తూ.. తనపై మహిళా సంఘాలు, ఐకేపీ సిబ్బంది ఉంచిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్- XI విజయవంతం.. జగిత్యాల ఎస్పీ శ్రీ అశోక్ కుమార్

## –జిల్లా లో 36 మంది బాల కార్మికులకు విముక్తీ

కరీంనగర్, ఆగష్టు 1: అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ జగిత్యాల జిల్లాలో విజయవంతంగా నిర్వహించామని ఎస్పీ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చామన్నారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్- ఇన్స్ పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక మహిళ కానిస్టేబుల్‌ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి జులై 1 నుండి 31 వరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి 36 మంది బాలకార్మికులను గుర్తించి అచిఅ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ముందు హాజరు పరిచయమని తెలిపారు.

బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్ములన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని, బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# గురుకుల పాఠశాలలు, హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు : కలెక్టర్ బీఎం సంతోష్




మహబూబ్‌నగర్, ఆగష్టు 1:జిల్లాలోని గురుకులాలు , సంక్షేమ శాఖల వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉండవల్లి జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన ఘటన పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ ఘటనలో డిప్యూటీ వార్డెన్, సూపర్‌వైజర్లను సస్పెండ్ మరో ఇద్దరికి మెమో ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం మండల స్థాయి అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అన్ని మండలాలకు జిల్లా స్థాయి స్పెషల్ అధికారులను నియమించామని, ప్రతి నెలా కనీసం రెండు సార్లు పాఠశాలలు సందర్శించి అక్కడి విద్యా, భద్రతా, మౌలిక వసతులైన త్రాగునీరు, మరుగుదొడ్లు, ఇతర అవసరాలను సమీక్షించాలని సూచించారు.

తహసీల్దారులు, ఎంపీడీవోలు తమ పరిధిలోని వసతి గృహాలలో తనిఖీలు నిర్వహిస్తూ అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు వెంటనే స్పందించాలన్నారు. ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆహార కమిటీ పర్యవేక్షణలో ప్రతి రోజు భోజన నాణ్యతను పరిశీలించి, ఇద్దరు విద్యార్థుల సంతకాలతో రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. వసతి గృహాలలో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, జిల్లాలో ఎలాంటి సంఘటన జరిగినా పోలీసు శాఖ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. అధికారుల నిర్లక్ష్యం, ఇతర వ్యక్తుల ప్రమేయం వల్ల విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని అన్నారు . పాఠశాలలు, వసతి గృహాలలో అనధికార వ్యక్తులు, ముఖ్యంగా మహిళల హాస్టల్లో ప్రవేశించకుండా కఠిన నిబంధనలు పాటించాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు,ఆర్డీవో అలివేలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు , స్పెషల్ ఆఫీసర్స్, విద్యా శాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.. టీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మునిగాల మణిపాల్ రెడ్డి




కరీంనగర్, ఆగష్టు 1: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మునిగాల మణిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని సుందరగిరి గ్రామ పరిధిలోనీ ఇప్పలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కక్కెర్ల వెంకటమల్లు పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

పదవీ విరమణ పొందుతున్న కక్కెర్ల వెంకటమల్లు 36 సంవత్సరాల ఉద్యోగం జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురుకొని విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించి వారి కుటుంబ సభ్యులను కూడా ఉన్నత విద్యావంతులుగా చేసినాడని కొనియాడారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐదు డిఏలు, పి ఆర్ సి, మెడికల్ రియంబర్స్మెంట్, పెన్షనర్ల ఆర్థిక సమస్యలు, వారికి అందించేటువంటి నగదును సౌకర్యాలు వెంటనే పరిష్కరించాలని అన్నారు.పదవి విరమణ పొందిన వారు ప్రభుత్వ నుంచి వచ్చే పెన్షన్ పై ఆధారపడతారని, వారు దాచుకున్న జీపీఎఫ్, గ్రాటివిటీ ఇయర్ కు సంబంధించిన పెన్షనర్లకు తొందరగా అందించాలని అన్నారు. పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించి, 50% పి ఆర్ సి ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అప్పటివరకు కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలం వేతనాన్ని, వాళ్లకి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు నిధులు

## -ఫలించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కృషి

భూపాలపలి, ఆగష్టు 1: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పలు మార్లు కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కలసి కోరారు. భూపాలపల్లి పట్టణంలో ప్రధానంగా భారీ ట్రాఫిక్, బొగ్గు రవాణా, పవర్ ప్లాంట్ యాక్టివిటీల వల్ల ఎన్ఎచ్-353సి మీద తీవ్ర వాహన రద్దీ పెరగడంతో పట్టణమధ్యలో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని ఎంపీ కేంద్రమంత్రికి వివరించారు.

గత మూడు సంవత్సరాల్లో 576 రోడ్డుప్రమాదాలు జరగడంతో దాదాపు 233 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి భూపాలపల్లి పట్టణాన్ని దాటి వెళ్లే ప్రత్యేక బైపాస్ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు. రూ.250 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బైపాస్ రోడ్డులో, రూ.175 కోట్లు నిర్మాణ పనులకు, రూ.75 కోట్లు భూసేకరణకు వినియోగించాలని ఈ నిధులను 2025- 2026 వార్షిక ప్రణాళికలో చేర్చాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు స్పందించిన కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు ఇస్తామని తెలియజేసారు. అందుకు సంబంధించిన డీపీఆర్ ను తయారు చేసి టెండర్ పనులు పూర్తి చేస్తామని వివరణాత్మక లేఖ ద్వారా కేంద్ర మంత్రి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ ప్రజల ఎన్నో ఏళ్ళ సమస్య తీరనుందన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య, ప్రజల భద్రతో పాటు ప్రయాణదూరంలో లాభం కలుగుతుందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'రష్యాతో ఇతరులు వాణిజ్యం చేస్తే తప్పు, మీరు చేస్తే ఒప్పా'

## - అమెరికా అధ్యక్షుడు తీరుపై, చైనా ఆగ్రహం

న్యూ డిల్లీ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: అమెరికా తీరుపై, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరుపై చైనా ఆగ్రహం వ్యక్తంచేసింది. రష్యా తో వాణిజ్యం చేయొద్దంటూ అమెరికా ప్రపంచ దేశాలను హెచ్చరించడంపై తీవ్రంగా మండిపడింది. తమ హెచ్చరికలను పెడచెవిన పెడితే భారీగా ఆంక్షలు విధిస్తామని ట్రంప్ పదేపదే హెచ్చరికలు జారీ చేస్తుండటంపై అసహనం వ్యక్తంచేసింది. అమెరికా దుర్నీతిని చైనా ఎండగట్టింది. మిగతా దేశాల సంగతి పక్కన పెడితే.. రష్యాతో అమెరికానే భారీగా వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తోందని ఆరోపించింది. ఈరోజు వరకు కూడా రష్యాతో అమెరికా వాణిజ్యం కొనసాగుతోందని తెలిపింది. 'రష్యాతో ఇతరులు వాణిజ్యం చేస్తే తప్పు, మీరు చేస్తే ఒప్పా' అని అమెరికాను ఐక్యరాజ్య సమితిలో చైనా శాశ్వత ప్రతినిధి గెంగ్ షువాంగ్ నిలదీశారు. కాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై భారీ మొత్తంలో టారిఫ్‌లు విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రపంచ దేశాలను హెచ్చరించారు. ఈ హెచ్చరికలపై గెంగ్ షువాంగ్ స్పందిస్తూ.. మిగతా దేశాల కంటే అమెరికానే ఎక్కువగా రష్యాతో వ్యాపారం చేస్తోందన్నారు. ఉక్రెయిన్‌కు కానీ, రష్యాకు కానీ తాము ఆయుధాలు సరఫరా చేయడంలేదని, అంతర్జాతీయ చట్టాలకు లోబడి వాణిజ్యం మాత్రమే చేస్తున్నామని తెలిపారు. భద్రతా మండలిలో చైనాపై అమెరికా ప్రతినిధి చేసిన ఆరోపణలను గెంగ్ షువాంగ్ తోసిపుచ్చారు. రష్యా, ఉక్రెయిన్‌తో తమ వాణిజ్య కార్యకలాపాలు అంతర్జాతీయ చట్టాలకు లోబడే ఉన్నాయని, ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని తెలిపారు. ఇతరులపై నిందలు వేయడం మానుకోవాలని అమెరికాకు హితవు పలికారు. అదేవిధంగా ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలకడానికి ఇదే సరైన సమయమని, అందుకు కృషి చేయాలని ట్రంప్‌కు సూచించారు.

# నూలుపోగు రథయాత్రకు ఇంటికొకరు రావాలి..

## గోదావరిఖనిలో నిర్వహణకు సన్నాహక సమావేశం



కరీంనగర్, ఆగష్టు 1:ఈనెల 9న గోదావరిఖనిలో పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన యజ్ఞోపవీతం, నూలుపోగు రథయాత్ర కు పద్మశాలీలు ఇంటికొకరు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజమల్లు, బూర్ల దామోదర్ కోరారు. సంఘం ప్రతినిధులతో మార్కండేయ కాలనీలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు.

వారు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని మార్కండేయ కాలనీ శివాలయం నుంచి నూలుపోగు రథయాత్ర బయలుదేరి చౌరస్తా మీదుగా లక్ష్మీనగర్, కళ్యాణ్ నగర్, చౌరస్తా మీదుగా గంగానగర్, పవర్ హౌస్ కాలనీ, బస్టాండ్, మున్సిపల్ ఆఫీసు నుంచి శివాలయం వరకు సాగుతుందనీ, ఈ రథయాత్రలో మగ్గంపై నేచిన వస్త్రంను అనంతరం మార్కండేయ స్వామికి సమర్పించడం జరుగుతుందన్నారు.

సమావేశంలో నాయకులు సిరిమల్ల జయరాములు, పోపా అధ్యక్ష, కార్యదర్శులు వడ్డెపల్లి దినేశ్, ఆర్ఎస్ మూర్తి, మహిళా గౌరవ అధ్యక్షురాలు లలిత శ్రీ మాటేటి సతీశ్, బొద్దుల వేణు, శ్రీనివాస్, కానుగంటి నారాయణ, ముదతనపల్లి సారయ్య, పోరండ్ల శారద, శాంతి, లక్ష్మీపతి, సత్యం, కొమురయ్య, నాగేశ్వర్, సత్యనారాయణ, బండి రాజన్న, తాటికొండ రాజమౌళి, నంబయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీది ఆపన్న హస్తం కాదు మొండి చెయ్యి

## -బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు



హైదరాబాద్ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూబ);: కాంగ్రెస్ పార్టీది ఆపన్న హస్తం కాదు మొండి చెయ్యి అని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నుండి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరకు ఎందరో ఎస్సీ మంత్రులున్నా, స్పీకరున్నా ఎస్సీలకు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మొండి 'చేయే' మిగులుతున్నది అని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో ఇట్లెన్నడూ జరగలేదు అని ఆయన గుర్తు చేశారు.నేడు రేవంత్ ప్రభుత్వం ఎస్సీలకు ప్రత్యేక గైడ్ లైన్స్ తీసుకొచ్చింది. ఇంజనీరింగ్ కాలేజీలో చేరాలంటే ఫీజు విద్యార్థులే కట్టాలట.ఇది కూడా కేవలం ఎస్సీలకు మాత్రమే ప్రత్యేక నిబంధన అంట. లక్ష రూపాయల ఫీజు ఎస్సీ విద్యార్థులు ఎలా కడుతారు? ఎందుకింత కోపం పేదల మీద రేవంత్ రెడ్డి..? అని ఆర్ఎస్పీ నిలదీశారు.గత ఏడాది వరకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, మెయింటనెన్స్ ఫీజు అన్నిటిని ప్రభుత్వం ఫీజు రియింబర్స్ మెంట్ కింద కాలేజ్ అకౌంట్‌కి పంపేవారు. కానీ ఈ ఏడాది నుండి కాలేజీకి చెల్లించే ఫీజు రియింబర్స్‌మెంట్ డబ్బులు, విద్యార్థుల అకౌంట్‌కి పంపిస్తామని చెబుతుంది. గత సంవత్సరం వరకు కాలేజీ యాజమాన్యాలు ఒక్క రూపాయి ఫీజు అడగకుండానే అడ్మిషన్ ఇచ్చేవారు. కానీ ఇపుడు ఇంఖఅఖ మంచి ర్యాంకు తెచ్చుకుని కన్వీనర్ కోటాలో సీటు పొందినా, ఖచ్చితంగా కాలేజీ ఫీజు కడితేనే అడ్మిషన్ ఇస్తామని చెబుతున్నారు. ఏమన్నా అంటే చూడండి ప్రభుత్వమే గైడ్ లైన్స్ ఇచ్చింది అని యాజమాన్యాలు చెబుతున్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు విద్యాజ్యోతుల పథకం పెట్టింది ఇలా మోసం చేయడానికేనా అని ఖర్గేను ఆర్ఎస్పీ నిలదీశారు. కేవలం ఎస్సీలే ఏం పాపం చేశారు? వారు ఇంజనీరింగ్ చదువులు చదువద్దా? ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి కోర్సులు చేయద్దా? సీట్ అలాట్‌మెంట్ ఆర్డర్‌లో కూడా ఈ విషయాన్ని ప్రభుత్వం/అధికారులు చెప్పలేదు ఎందుకు? అన్ని వర్గాలను కాకుండా కేవలం ఎస్సీలకే ఈ అనాగరిక నిబంధన ఎందుకు? బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాంచందర్ రావు ఎస్సీ వర్గీకరణ చేశామని ఒక పక్క చెబుతూ, మరో పక్క ఈ ఫీజుల దోపిడీ ఏమిటీ? కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడు ఇలాంటి అన్యాయం జరగలేదు. రేవంత్ రెడ్డి, మిగతా మంత్రులు రాజీనామా చేయండి లేదా లేదా ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు న్యాయం చేయండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు

# సహకార సంఘాలకు రూ 2 వేల కోట్లు

## -కేటాయింపుల పెంపుదల నిర్ణయానికి కేంద్ర మంత్రి

న్యూ డిల్లీ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన(పిఎంకెఎస్‌వై) బడ్జెట్ కేటాయింపులను రూ 1920 కోట్ల మేర పెంచింది. దీనితో ఇప్పుడీ పథకానికి కేటాయింపుల మొత్తం రూ 6520 కోట్లు అవుతుంది. కేటాయింపుల పెంపుదల నిర్ణయానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. గురువారం ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఆర్థిక వ్యవహారాల కమిటీ నిర్ణయానికి అనుగుణంగా పిఎంకెఎస్‌ఎఫ్ నిధులను పెంచారు. ఈ విషయాన్ని సమాచార ప్రసారాల మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులకు తెలిపారు. కేంద్ర కేబినెట్ ఈ రోజు సమావేశంలో రైల్వే ప్రాజెక్టుల పనులకు కూడా ఆమోదం తెలిపింది.6 రాష్ట్రాల్లోని 13 జిల్లాలలో నాలుగు బహుళ లైన్ల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి వైష్ణవ్ చెప్పారు. ఈ ప్రాజెక్టులపనుల విలువ దాదాపుగా రూ 11,169 కోట్ల వరకూ ఉంటుంది.మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్ , ఒడిషా, జార్ఖండ్‌ల్లో ఈ ప్రాజెక్టుల ఆమోదం పరిధిలో దాదాపుగా 574 కిలోమీటర్ల దూరం వరకూ నాలుగు లేన్ల ట్రాక్‌లు ఏర్పడుతాయి. . జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సిడిసి)కి రూ 2 వేల కోట్ల ఆర్థిక సాయం అందించే నిర్ణయానికి కూడా ఆమోదం తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 8 లక్షలకు పైగా సహకార సంఘాలకు చెందిన 29 కోట్ల మందికి ఈ సంస్థ ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర సాయం ఉపయోగపడుతుందని మంత్రి మీడియాకు తెలిపారు. ఈ సంఘాలలో అత్యధికులు రైతులే ఉన్నారు.

# కెసిఆర్ అసెంబ్లీకి రావట్లేదని ఆ పార్టీ నేతలు కాంగ్రెస్ లో చేరారు

## -కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

హైదరాబాద్ జూలై 31 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తమ ఎమ్మెల్యేల విషయంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయం తీసుకోవాలని బిఆర్ఎస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు.

మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రావట్లేదని ఆ పార్టీ నేతలు కాంగ్రెస్ లో చేరారని అన్నారు. ఈ సందర్భంగా అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. 2014-18లో పార్టీని టిఆర్ఎస్ లో విలీనం చేసిన వ్యక్తే 2018-23లో సిఎల్పిని విలీనం (ఓవతీణవతీ అఖఖ) చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీ ఫిరాయింపులపై మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్నే మార్చాలని గతంలో కెసిఆర్ అన్నారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

# రష్యాతో భారత్ చమురు బంధమే.. తమకు చికాకు తెప్పించే అంశం

## -అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో

న్యూ డిల్లీ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రష్యాతో భారత్ చమురు బంధమే.. న్యూఢిల్లీతో చర్చల్లో తమకు చికాకు తెప్పించే అంశమని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో అన్నారు. .. 'రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లే ఉక్రెయిన్‌లో మాస్కో యుద్ధ ప్రయత్నాలను నిలబెట్టడానికి సాయపడుతోంది. భారత్ కొంటున్న చమురుతోనే పుతిన్.. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇదే మతను ఇబ్బందిపెట్టే అంశమని స్పష్టం చేశారు.ఫాక్స్ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మార్కో రూబియో మాట్లాడుతూభారత్‌కు భారీగా ఇంధన అవసరాలున్నాయి. అన్ని దేశాల్లాగే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు చమురు, బొగ్గు, గ్యాస్ కొనగలిగే శక్తి భారత్‌కు ఉంది. అయితే, రష్యాపై పలు దేశాల ఆంక్షల వల్ల అక్కడ భారత్‌కు చమురు చౌకగా లభిస్తోంది. దీంతో న్యూఢిల్లీ తమ అవసరాల దృష్ట్యా రష్యా నుంచి చమురును తక్కువ ధరకు కొనుగోలు చేస్తోంది. దురదృష్టవశాత్తూ భారత్ చమురు కొనుగోలు వల్లే రష్యాకు నిధులు సమకూరుతున్నాయి. వాటిని మాస్కో.. ఉక్రెయిన్‌లో యుద్ధం కోసం వాడుకుంటోంది. ఇదే భారత్‌తో చర్చల్లో అమెరికాకు చికాకు తెప్పించే అంశం. ప్రపంచ వాణిజ్యంలో భారత్ వాటాదారు. వ్యూహాత్మక భాగస్వామి. అన్ని అంశాల్లో మాదిరిగా విదేశాంగ విధానంలోని ప్రతి విషయంలోనూ 100 శాతం సమయాన్ని కేటాయించడం సాధ్యంకాదు. అని అన్నారు.

# రూ.4 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్ఐ

మహబూబ్‌నగర్ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ తహసీల్ కార్యాలయం పై ఏసీబీ అధికారులు శుక్రవారం దాడి చేసి రూ. 4వేలు లంచం తీసుకుంటున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలసుబ్రమణ్యంను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.కల్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోగా ఆర్ఐ రూ.4వేలను డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో అధికారులు శుక్రవారం దాడులు చేసి ఆర్ఐను పట్టుకున్నారు. ప్రభుత్వ విధుల్లో ఉంటూ అధికార దుర్వినియోగం, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆర్ఐపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు ఏసీబీ అధికారులు వివరించారు. పబ్లిక్ సర్వెంట్ ఎవరైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

# ఎపిలో ఎమర్జెన్సీ పరిస్థితులున్నాయి.. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

## - వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి

అమరావతి ఆగష్టు 1:(ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎపిలో ఎమర్జెన్సీ పరిస్థితులున్నాయని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, ఇటీవల మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ ఇంటిని టిడిపి గూండాలు ధ్వంసం చేశారని అన్నారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిని పరిశీలించారు. ప్రసన్న కుమార్, కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. నెల్లూరులో జగన్ మీడియాతో మాట్లాడుతూ..తన పర్యటనలకు ఆంక్షలు ఎందుకు పెడుతున్నారు? అని ప్రశ్నించారు. జనం రాకుండా ఏకంగా రోడ్లనే తవ్వేశారని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడిని చూసి ఎపి సిఎం చంద్రబాబు నాయుడు భయపడుతున్నారని, తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారని విమర్శించారు. అభిమానులను ఆపడానికి 2 వేల మందికి పైగా పోలీసులు మోహరించారని చెప్పారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ప్రజలను వెన్నుపోటు పొడిచారని వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యా దీవెన, వసతి దీవెన అందక ఇబ్బంది పడుతున్నారని, నాడు- నేడు ఇంగ్లీష్ మీడియం ఆగిపోయిందని అన్నారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని, ఉచిత పంటల బీమాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. రైతు భరోసాను సైతం ఖూనీ చేశారని, రైతు ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. మనం ఇచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని రద్దు చేశారని, ప్రశ్నించే వారి గొంతుకలను నొక్కుతున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం అని అన్నారు. ఇళ్లపై దాడులేంటి? మనుషులను చంపాలని చూడటం ఏంటీ? అని నిలదీశారు. మారణాయుధాలతో ప్రసన్న కుమార్ ఇంటిని ధ్వంసం చేశారని, ప్రసన్న ఇంట్లో ఉంటే చంపేసేవారని చెప్పారు. మాజీ మంత్రి ఆర్ కె రోజాపై కూడా అసభ్యకర మాటలు మాట్లాడుతున్నారని, ఉప్పాల హారికపై దాడి కూడా దాడి చేశారని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటుతున్నారని పేర్కొన్నారు. మనిషి నచ్చక పోతే చంపేస్తారా? అని జగన్ ప్రశ్నించారు.

# సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహన లోపం

## -ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు

## -మాజీ మంత్రి, హరీశ్‌రావు నిప్పులు

హైదరాబాద్ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం అని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. నిన్న నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉంది. ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారు. అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు అవుతున్నారు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతది అనుకుంటే అది పొరపాటు కదా..? మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టుడు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డిపాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు.నిన్న లోకేశ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నా మా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.




# పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉంది

హైదరాబాద్ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.ఫార్మా సిటీ భూముల వ్యవహారంలో మరోసారి తేలిపోయిందని అన్నారు. రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉందని చెప్పారు. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దుచేసి, భూములను తిరిగి ఇప్పిస్తామని హామీఇచ్చి, వాటిని ఇతర అవసరాలకు రేవంత్ మళ్లించడం అత్యంత నీచమైన చర్య అని విమర్శించారు. దోస్తులకు దోచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి తెచ్చిన ఫ్యూచర్ సిటీకి అక్రమంగా భూములు కేటాయిస్తే స్థానిక రైతులే కాదు.. బీఆర్ఎస్ కూడా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.'అల్లుడి ఫార్మా కంపెనీ కోసం కొడంగల్ లో దళిత, గిరిజనుల భూములను కొల్లగొట్టే కుట్రలను మొదలుకుని, అనుముల బ్రదర్స్ కోసం ఫ్యూచర్ సిటీ పేరిట అన్నదాతల భూములను చెరబట్టే పన్నాగాల దాకా.. రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉంది. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని ఫార్మా సిటీ భూముల వ్యవహారంలో మరోసారి తేలిపోయింది. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దుచేసి, భూములను తిరిగి ఇప్పిస్తామని హామీఇచ్చి, వాటిని ఇతర అవసరాలకు రేవంత్ మళ్లించడం అత్యంత నీచమైన చర్య.అడుగడుగునా అన్నదాతలు మర్లపడుతున్నా, ఏకంగా ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ కు మాత్రం బుద్దిరావడం లేదు. ఫార్మా సిటీ రద్దైతే తమ భూములు తిరిగి వస్తాయని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొడుతున్న రేవంత్ రెడ్డికి కర్రుగాల్చి వాతపెట్టేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారు. ఓవైపు ఫార్మా సిటీ రద్దుచేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడం అటు ప్రజలనే కాదు, ఇటు న్యాయస్థానాలను కూడా మోసం చేయడమే. ఫార్మా సిటీ భూములను ఇతర అవసరాలకు మళ్లిస్తే, రైతులు తిరిగి భూములు పొందే హక్కును కూడా కాంగ్రెస్ కాలరాయడం క్షమించరాని నేరం. దోస్తులకు దోచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి తెచ్చిన ఫ్యూచర్ సిటీకి అక్రమంగా భూములు కేటాయిస్తే స్థానిక రైతులే కాదు.. బీఆర్ఎస్ కూడా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.




# ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ విజయనగరం జిల్లా అధ్యక్షులుగా కరణం తిరుపతి నాయుడు



అమరావతి ఆగస్ట్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ విజయనగరం జిల్లా అధ్యక్షులుగా కరణం తిరుపతి నాయుడు నియమితులయ్యారు ఈ మేరకు సమన్వయ కమిటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణచంద్రరావు నియామకపు ఉత్తర్యులు జారీ చేశారు .అలాగే ప్రధాన కార్యదర్శిగా అల్టి వెంకట అప్పారావు, వైస్ ప్రెసిడెంట్లుగా పల్లి సురేష్, వారాధి చిరంజీవి యాదవ్ సారిపల్లి గౌరీ శంకర్, కార్యదర్శిగా సమ్మె ప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా పైలా వెంకట చంద్రమోహన్, యస్ బి సురేష్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా దొంతల సతీష్, మహిళా అధ్యక్షురాలుగా అల్టి తిలోత్తమ , లను నియమిస్తూ ఉత్తర జారీ చేశారు ఈ సందర్భంగా కరణం తిరుపతి నాడు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై తమ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో తనవంతు పోరాటం చేస్తామన్నా రు.అంతే కాకుండా సమన్వయ కమిటీ ఆధ్వర్యం లో విజయనగరం జిల్లాలో బిసిలను ఏకం చేసి వారి హక్కుల సాదనలకోసం పోరాటం చేస్తానన్నారు.

# ట్రస్ట్ బ్యాంకు ఏర్పాటు చేసే యోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి

## -బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్



హైదరాబాద్ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);:ఫీజుల చెల్లించకుండా ఫీజుల స్కీములు ఎత్తివేయడానికి 'ట్రస్ట్ బ్యాంకు' ఏర్పాటు చేసే యోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు చెల్లించాలని క్విజ్ల కోసం ట్రస్ట్ బ్యాంక్ ఏర్పాటును నిర్మించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ ధర్నా ను నిర్వహించారు.బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ నాయకత్వం వహించారు. సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకయి 6000 కోట్లపైనే ఉందని వీటిని వెంటనే చెల్లించాలనిలు, అలాగే 100 బీసీ కాలేజ్ హాస్టల్ లో మంజూరు చేయాలని 119 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని బీసీ గ్రూప్ గురుకుల పాఠశాలలో 20 శాతం సీటు పెంచాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమైన స్కాలర్షిప్ విలువ కాయలు స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగతన్నారు. విద్యా రాజ్యాంగ బద్ధమైన హక్కు అని ఎస్సీ ఎస్టీ బీసీలకు అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నేరుగా వస్తుందని ఆర్ కృష్ణయ్య విమర్శించారు అనేక స్కీన్ లకు లక్షల కోట్ల అప్పులు తెస్తున్న ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకం కు 6000 కోట్లు అప్పు చేస్తే ఎవరు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు ఈ పథకం కు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెల కాలంలో 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని అన్నారు ఈ పథకం అమలుకు ఏటా నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని అయినా కూడా ఒక రూపాయి కూడా విడుదల చేయకుండా అవి ల్యాబ్స్ అయినాయని ఆయన అన్నారు

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు ఈ పథకం కింద వేరే కోట్ల రూపాయలు కేటాయిస్తుందని వీటిని ఏం చేస్తున్నారని కృష్ణయ్య ప్రశ్నించారు .పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు జపాలుగా 1500 కోట్లు విడుదల చేశారని సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఫీజులు స్కాలర్షిప్లు ఫిర్యాదు చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం మారుతుందని ఆయన తీర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ స్కీమును అమలు చేయకపోవడం వల్ల లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెత్తిమీద పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లిస్తామని ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపిందని కృష్ణయ్య దుయ్యబట్టారు. ఈ స్కీం పెట్టిన తర్వాత గ్రామాల్లో వ్యవసాయ కూలీలు పిల్లలు కూలీల పిల్లలు మెడిసిన్ ఇంజనీరింగ్ పీజీ డిగ్రీలు చదువుతున్నారు అన్నారు సమాజంలో గునాత్మకమైన మార్పు ప్రారంభమైందని చైల్డ్ లేబర్ అరికట్టబడిందని ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను చదువుకుంటున్నారన్నారు. ఈ గుణాత్మక మార్పును చదువుకోకుండా ప్రభుత్వము అడ్డుకుంటుందని కృష్ణయ్య విమర్శించారు.

ఈ కార్యక్రమం లో సిపిఐ జాతీయ నాయకులు కే నారాయణ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, గుజ్జ సత్యం,వకులాభరణం కృష్ణమోహన్ రావు, నీల వెంకటేష్, పగుడాల సుధాకర్, నందకిషోర్, రాందేవ్, చంద్రశేఖర్, ప్రసాద్, మనీష్, శివ యాదవ్, నరేష్ గౌడ్, శివ ముదిరాజ్, తిరుమలేష్, రజాక్ తదితరులు పాల్గొన్నారు

# ఫార్మాసిటీని రద్దు చేయాలని మీనాక్షి నటరాజన్‌కు వినతి



హైదరాబాద్, ఆగష్టు 1: ఫార్మా బాధిత రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయ కర్త కవుల సరస్వతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను ఫార్మా బాధిత రైతులతో కలిసి ఆమెకు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేస్తామని, ఫార్మా భూములను రైతులకు తిరిగి ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే రైతులను కాంగ్రెస్ పూర్తిగా విస్మరించిందన్నారు.

రైతుల నుంచి భూములు తీసుకోవద్దని కోర్టు ఆదేశించినప్పటికి, అధికారులు కోర్టు ఆర్డర్‌ను దిక్కరిస్తూ భూములకు సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫార్మాసిటీకి ఇవ్వని 2500ల ఎకరాల భూములకు సంబంధించి కోర్టులో స్టే ఉండగానే ప్రభుత్వం పోలీసుల పహారా నడుమ సర్వే చేస్తూ రైతులను అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రైతుల వద్ద నుంచి బలవంతంగా భూములను సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అధికారులు ఎంత ప్రయత్నించినా ఫార్మాసిటీకి భూమిలిచ్చేదిలేదని ఆమె తెలిపారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఫార్మాసిటీ జీఓను అధికారికంగా పూర్తిగా రద్దు చేసి, రైతుల భూములకు అన్ని హక్కులు కల్పించి, రైతుల భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన విధంగా ఇక్కడ కూడా భూ సేకరణను రద్దు చేయాలని కోరారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫార్మా బాధిత రైతులకు న్యాయం జరిగేలా చూడాలని మీనాక్షి నటరాజన్‌ను కోరారు. రైతులకు న్యాయం జరిగేవరకు ఫార్మా వ్యతిరేఖ పోరాట కమిటి ఆధ్వర్యంలో పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక పోరాట కమిటి సభ్యులు కానమోని గణేష్, కుందారపు నారాయణ, రైతులు, తదితరులన్నారు.

# వీకేఓసీ పనులను త్వరగా ప్రారంభించాలని జీఎం షాలెం రాజుకు వినతి



ఖమ్మం, ఆగష్టు 1:వీకేఓసీ పనులను త్వరగా ప్రారంభించి, ఇతర ప్రాంతాలకు డిప్యుటేషన్‌పై వెళ్లిన కార్మికులను వెనక్కి తీసుకురావాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజును ఏఐటీయుసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కోరారు. శుక్రవారం జీఎం షాలెం రాజుతో వీరు సమావేశమై పలు సమస్యలపై చర్చించారు. ఓవర్ బర్డెన్ పనులు మాత్రమే ప్రైవేట్ సంస్థలకు ఇచ్చి, బొగ్గు తవ్వకం పనులను సింగరేణి సంస్థే నిర్వహించాలని కోరారు. పీవీకే గని కార్మికులకు ప్రాధాన్యం ఇచ్చి, వారి సీనియారిటీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లను వీకేఓసీలో సర్దుబాటు చేయాలన్నారు. వర్క్‌షాప్‌లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, క్యాంటీన్, ఆర్ఓ ప్లాంట్, ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యలపై జనరల్ మేనేజర్ షాలెం రాజు సానుకూలంగా స్పందించారు. త్వరలో షావల్ యంత్రాలు వస్తాయని, వీకేఓసీ పనులు ప్రారంభించి బొగ్గు ఉత్పత్తి పెంచుతామని తెలిపారు. డిప్యుటేషన్‌పై వెళ్లిన కార్మికులను కూడా వెనక్కి పిలిచి ఇక్కడే సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కార్మికులకు పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా ఇన్‌ఛార్జి బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, పీవీకే పిట్ కార్యదర్శి హుమాయూన్, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, కమల్ పాల్గొన్నారు

# బాజుమల్లాయిగూడెం పాఠశాల సమస్యలపై గిరిజన సంఘం అందోళన

ఖమ్మం, ఆగష్టు 1: కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యలపై శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల ఎదుట అందోళన నిర్వహించి, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్షుడు అజ్మీర శోభన్‌నాయక్ మాట్లాడుతూ.. బాజుమల్లాయిగూడెం పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పాఠశాల అవరణం అసాంఘిక శక్తులకు అడ్డగా మారిందన్నారు.

పాఠశాలలో టీవీ వంటి ఖరీదైన వస్తువులు మాయమవుతున్నాయన్నారు. విద్యుత్ సౌకర్యం లేక రాత్రుళ్లు ఆకతాయిలు అనైతిక చర్యలకు పాల్పడుతున్నట్లు చెప్పారు.

నాలుగు దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ పాఠశాల శిథిలావస్థకు చేరుకున్న కారణంగా పునర్మించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో విద్య, వైద్యం పట్ల పాలకులు చూపుతున్న వివక్షతకు ఈ పాఠశాలే నిదర్శమన్నారు. తక్షణమే పాఠశాలకు రక్షణ గోడ నిర్మించాలని, తరగతి గదుల నిర్మాణం చేయాలని, వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల సమస్యలపై కలెక్టర్, డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

# ఫామ్‌హౌస్‌లో దొరికిన రూ.11 కోట్లతో తనకు సంబంధం లేదు

## – లేదని ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న రాజ్ కేసిరెడ్డి

హైదరాబాద్(విజయవాడ) ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఫామ్‌హౌస్‌లో దొరికిన రూ.11 కోట్లతో తనకు సంబంధం లేదని ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న రాజ్ కేసిరెడ్డి తెలిపారు. ఎక్కడో దొరికిన డబ్బును లిక్కర్ డబ్బులని చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన 12 మంది నిందితులను ఇవాళ విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ముందు రాజ్ కేసిరెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు. హైదరాబాద్ శివారు శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్‌హౌస్‌లో దొరికిన రూ.11 కోట్ల డబ్బు గురించి రాజ్ కేసిరెడ్డి వివరించారు. ఎక్కడ డబ్బులు దొరికినా అవి లిక్కర్ డబ్బులేనని చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రూ.11 కోట్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సిట్ అధికారులు కావాలనే ఆ డబ్బు తనదేనని అబద్ధం చెబుతున్నారని తెలిపారు. 2024 జూన్‌లో ఆ డబ్బును వరుణ్‌కు ఇచ్చినట్లు సిట్ అధికారులు చెబుతున్నారని తెలిపారు. నా చేత్తో నేనే ఆ డబ్బును ఇచ్చానని చెబుతున్నారని.. ఆ డబ్బులపై వేలిముద్రలను చెక్ చేయాలని కోరారు. ఆ నోట్లు ఆర్బీఐ ఎప్పుడు ముద్రించిందో తనిఖీ చేయాలన్నారు. ఆ నోట్లపై నంబర్లను రికార్డు చేయాలని కోరారు. తాను పుట్టకముందు ఉన్న ఆస్తులను కూడా తన బినామీలుగా చూపిస్తున్నారని రాజ్ కేసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన వయస్సు 43 ఏళ్లు అని.. కానీ45 ఏళ్ల కిందటి ఫామ్ హౌస్‌కు తాను బినామీ అని చూపిస్తున్నారని అన్నారు. నేను పుట్టకముందే నాకు బినామీ ఆస్తులుంటాయా ? అని ప్రశ్నించారు. ఏళ్ల కిందట వారసత్వంగా వచ్చిన ఆస్తులను కూడా అటాచ్ చేశారని తెలిపారు. వారసత్వ ఆస్తులను కూడా లిక్కర్ డబ్బులతో కొన్నట్టు చూపిస్తున్నారని పేర్కొన్నారు. తన బెయిల్‌ను అడ్డుకోవడానికి అబద్ధాలు చెబుతున్నారని చెప్పారు. రాజ్ కేసిరెడ్డి వాంగ్మూలం విన్న ఏసీబీ న్యాయమూర్తి.. సీజ్ చేసిన డబ్బులను ఫొటోగ్రాఫ్ తీయాలని ఆదేశించారు. అనంతరం నిందితుల రిమాండ్‌ను ఈ నెల 13వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# మానవ అక్రమ రవాణాదారుల నుంచి.. 24 మంది మహిళలు, ముగ్గురు మైనర్ల రక్షణ

గౌహతి, ఆగష్టు 1: మానవ అక్రమ రవాణాదారుల నుంచి 24 మంది మహిళలు, ముగ్గురు మైనర్ బాలికలను పోలీసులు రక్షించారు. ఉద్యోగ నియామకాల పేరుతో నకిలీ పత్రాలతో వారిని రైలులో అక్రమంగా తరలిస్తున్నట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు. అస్సాంలోని టిన్సుకియా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. టిన్సుకియా రైల్వే స్టేషన్‌లో నిలిచి ఉన్న వివేక్ ఎక్స్‌ప్రెస్‌లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్), ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ) సంయుక్తంగా సాధారణ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ 1 కోచ్ లో సుమారు 30 మంది మహిళలు, బాలికలు ఉండటాన్ని గమనించారు. ఉద్యోగ నియామకాల నెపంతో తమిళనాడులోని తిరుప్పూర్‌కు వారిని తరలిస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు.

కాగా, కోయంబత్తూరులో ఉన్న రతినం అరుముగన్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ అనే ఏజెన్సీకి టిన్సుకియాలో బ్రాంచ్ ఆఫీస్ ఉన్నది. అయితే 27 మందిలో కేవలం ఒక మహిళ వద్ద మాత్రమే ఆ సంస్థకు చెందిన ఉద్యోగ నియామక పత్రం ఉన్నది. మిగతా వారి వద్ద నకిలీ పత్రాలు ఉన్నట్లు గ్రహించారు.

మరోవైపు మిగతా మహిళలను అక్రమ మానవ రవాణాగా పోలీసులు అనుమానించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ సహాయంతో 24 మంది మహిళలు, ముగ్గురు మైనర్ బాలికలను రక్షించారు. వారి కుటుంబాలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారు. మానవ అక్రమ రవాణా రాకెట్‌ను నిర్వహిస్తున్నట్లుగా అనుమానిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

# ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

తాండూర్, ఆగష్టు 1: ఆర్టీసీ బస్సులో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకానికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ పాషా తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రపంచ ఆటో కార్మికులదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటికే 87 మంది ఆటో కార్మికులు ఆత్మహ త్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల సమయం లో ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని వాగ్దానం చేసి ఇప్పటివరకు దాని గురించి మాట్లాడ డం లేదని వాపోయారు. ఇప్పటికైనా రాబోయే అసెంబ్లీ సమా వేశాలలో ఆటో డ్రైవర్ల కోసం చర్చించి హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి ఆటో కార్మికుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని, మద్యం సేవించి ఆటోలు నడపరాదని సూచించారు. యూనియన్ మండల కోశాధికారి ఓరగంటి శుభాకర్, జనరల్ సెక్రెటరీ కొత్త శంకర్, ఉపాధ్యక్షుడు చాంద్ ఖాన్, సలహాదారులు విద్యాసాగర్, గౌరవ సలహాదారులు రాజనంద్, కార్య నిర్వాహక సభ్యులు రేగుల రవి, వివిధ అడ్డాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాలో 106 మంది బాల కార్మికుల రెస్క్యూ : ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ, ఆగస్టు 01 : ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం ద్వారా నల్లగొండ జిల్లాలో రికార్డు స్థాయిలో బాల కార్మికులకు విముక్తి కల్పించినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఒక్క జూలై నెలలో 90 కేసుల్లో 106 మంది బాల కార్మికులను రెస్క్యూ చేసి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు.



నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో ఎస్పీ నేతృత్వంలో పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్‌మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్, ఇతర విభాగాల అధికారుల సమన్వయంతో టీమ్‌లుగా ఏర్పడి ఒక్క జూలై నెలలోనే 106 మంది పిల్లలను రెస్క్యూ చేశారు. వీరిలో 94 మంది బాలలు, 12 మంది బాలికలు ఉన్నారు. వీరంతా ఎక్కువగా బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఎస్పీ అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలలతో పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీధి బాలలను, బాల కార్మికులను చూసినప్పుడు, డయల్ 100 లేదా 1098 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని పేర్కొన్నారు.

# రాజ్యాంగ సంస్థలను బెదిరించడం ప్రజాస్వామ్యాన్ని బలహీన పరిచే కుట్ర

## -రాహుల్ గాంధి పై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు విమర్శలు

న్యూ డిల్లీ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్)బి; రాజ్యాంగ సంస్థలను బెదిరించడం రాహుల్ గాంధీ ఇదే తొలిసారని కాదని.. ప్రజాస్వామ్యాన్ని బలహీన పరిచే కుట్రగా కేంద్రమంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు. రాహుల్ ఆలోచనా ప్రమాదకరమని.. ప్రతిపక్షాలు బాగా ప్రణాళికాబద్ధంగా, దుర్మార్గంగా ప్రణాళిక వేసుకుని రాజ్యాంగ సంస్థల ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించారు.

రాహుల్ గాంధీ శైలి కారణంగా ప్రతిపక్షాల్లోనూ అసమ్మతి పెరుగుతోందని రిజిజు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా అంతర్గతంగా రాహుల్ గాంధీని వ్యతిరేకించడం ప్రారంభించారని.. ఆయన నీచ రాజకీయాలు చేస్తున్నారని, దేశ ప్రతిష్టను నాశనం చేయాలని కోరుకుంటున్నారని ప్రజలు అంటున్నారన్నారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నాయని.. తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు. చర్చ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి పార్లమెంట్ కార్యకలాపాలను కొనసాగనివ్వడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ పదే పదే భారత వ్యతిరేక ప్రకటనలు చేస్తున్నారని, ఇది సరికాదన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ప్రతిష్ట గురించి ఎవరూ అవమానకరమైన వ్యాఖ్యలు చేయలేదన్నారు. రాహుల్ గాంధీ చిన్నపిల్లవాడు ఏం కాదని.. ప్రతిపక్ష నాయకుడిగా దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, పార్లమెంట్‌కు అంతరాయం కలిగించడం సరైంది కాదన్నారు. పార్లమెంటు పనిచేయకపోవడం వల్ల ప్రతిపక్షాలు ఎక్కువగా నష్టపోతున్నాయని, ఎందుకంటే వారి సమస్యలను సభలో లేవనెత్తలేరన్నారు. నిబంధనల ప్రకారం లేవనెత్తగల అంశాలను ప్రతిపక్షం చర్చించదని విమర్శించారు. సభ్యుల డిమాండ్ మేరకు సీఐఎస్ఎఫ్‌ని మోహరించారని.. పార్లమెంటులో భద్రత పెంపు గురించి లేవనెత్తిన ప్రశ్నల మధ్య, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పరిస్థితిని స్పష్టం చేశారు.ఎంపీల భద్రతా సంబంధిత డిమాండ్ల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు. పార్లమెంటులో భద్రత పెంచాలని ఎంపీలు స్వయంగా డిమాండ్ చేశారని, అందుకే అమోఈను మోహరించామని రిజిజు అన్నారు. పార్లమెంటు లోపల చాలాసార్లు, కొంతమంది సభ్యులు ట్రెజరీ బెంచ్ టేబుల్‌పైకి ఎక్కుతారని.. వెల్‌లోకి వచ్చి దూకుడుగా ప్రవర్తిస్తారన్నారు. అలాంటి చర్యలను నివారించడానికి భద్రతా దళాలను మోహరించారన్నారు. ఏ ఎంపీ మాట్లాడకుండా ఆపబోమన్నారు. ఎంపీ దుర్మార్గపు కార్యకలాపాలకు పాల్పడితే తప్ప, భద్రతా దళాలు ఎలాంటి చర్యలు తీసుకోవన్నారు. ఎంపీలు దూకుడుగా వ్యవహరిస్తే.. వారిని ఆపేందుకు ఏర్పాట్లు చేస్తారన్నారు. సర్ (రావిఖీ)పై పార్లమెంటులో చర్చకు ప్రతిపక్షం డిమాండ్ చేయడంపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, నిబంధనల ప్రకారం ఏదైనా అంశంపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అయితే, ఆయా అంశాలను చర్చించలేమని స్పష్టం చేశారు. ఎందుకంటే ఇది రాజ్యాంగ సంస్థ ఆమోదించిన ప్రక్రియ అని.. నిబంధనల ప్రకారం ఏదైనా అంశంపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కానీ సర్‌పై చర్చించలేమని.. ఇదేం తొలిసారిగా జరుగడం లేదన్నారు.

# లిక్కర్ స్కాంలో అసలు దొంగ వీరే..

## - వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి

అమరావతి ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );లిక్కర్ స్కాంలో అసలు దొంగ చంద్రబాబే అని వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి ఆరోపించారు. లిక్కర్ కేసులో రోజుకో పిట్ట కథ చెబుతున్నారని విమర్శించారు. హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం.. ప్రజల దృష్టిని మరల్చేందుకు లిక్కర్ స్కామ్‌ను తెర మీదకు తెచ్చారని ఆరోపించారు. విజయవాడలో సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. లిక్కర్ స్కామ్ పేరుతో కూటమి ప్రభుత్వం కేసులు పెట్టి వైసీపీ నాయకులను వేధిస్తోందని మండిపడ్డారు. అధికారులు కూడా ప్రభుత్వానికే వంతపాడుతున్నారని అన్నారు.అసలు లిక్కర్ స్కాం ఎక్కడ జరిగిందో ఇప్పటికీ తెలియడం లేదని సజ్జల విమర్శించారు. లిక్కర్ స్కామ్ డబ్బులు గల్ఫ్‌లో ఉన్నాయని.. ఒకసారి ఆఫ్రికాలో ఉన్నాయని.. మరోసారి ఎన్నికల్లో ఖర్చుపెట్టారని అంటున్నారని విమర్శించారు. రోజూ ఏదో ఒక పిట్టకథ చెబుతున్నారని.. లేని, జరగని స్టోరీ చెప్పి అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. పాలసీ వల్ల ఎక్కడ నష్టం జరిగిందో మాత్రం చెప్పడం లేదని అన్నారు.కూటమి ప్రభుత్వం కేసుల



పేరు చెప్పి ఇచ్చిన హామీల నుంచి తప్పించుకుంటున్నారని సజ్జల విమర్శించారు. వైఎస్ జగన్ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడానికి ఏదో ఒక డైవర్షన్ చేస్తున్నారని మండిపడ్డారు. కుంభకోణం ఎక్కడ జరిగిందో చెప్పకుండా అరెస్టులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.. 2019-24 మధ్య స్కాం జరగలేదని, 2014-19 మధ్య అసలైన లిక్కర్ స్కాం జరిగిందని అన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి చంద్రబాబు గండికొడుతున్నారని అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో తెచ్చిన లిక్కర్ పాలసీతో ప్రభుత్వ ఆదాయం పెరిగిందని సజ్జల తెలిపారు. కూటమి ప్రభుత్వం తెచ్చిన లిక్కర్ పాలసీలో ప్రభుత్వ ఆదాయం పెరిగిందా అని ప్రశ్నించారు. పెద్ద లిక్కర్ బ్రాండ్లు తీసుకొస్తే లిక్కర్ రెవెన్యూ పెరగాలి కదా అని అడిగారు. లిక్కర్ డోర్ డెలివరీ చేసి బలవంతంగా తాగించడం కోసం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రూ.11 కోట్లు సీజ్ చేశారు.. అవి ఎవరివి అని ప్రశ్నించారు. కేసిరెడ్డి ఎన్నికల ముందు డబ్బు దాస్తే ఇంతకాలం అలాగే ఉంటుందా అని అడిగారు.

# వెయ్యి కోట్లు ఉన్నాయని నిరూపించండి.. 950 కోట్లు అమరావతికి ఇచ్చేస్తా..

## -తన ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి

## -చంద్రబాబుకు అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్

నెల్లూరు ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తనపై ఎలాంటి అక్రమాస్తులు లేవని మాజీ మంత్రి, వైసీపీ నేత అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరులోని వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆఫ్రికాతో పాటు విదేశాల్లో ఆస్తులు కొన్నట్లు ప్రచారం చేస్తున్నారని అనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. ఆఫ్రికాలో తనకు ఎలాంటి మైనింగ్స్ లేవని ఆయన స్పష్టం చేశారు.కాకాణితో తనకు మనస్పర్థలు ఉన్నాయని గతంలో అన్నారని.. ఇప్పుడేమో కాకాణితో కలిసి మైనింగ్ చేశానని అంటున్నారని తెలిపారు. మనస్పర్థలు ఉంటే ఆయనతో కలిసి ఎలా వ్యాపారం చేశానని అనిల్‌కుమార్ యాదవ్ ప్రశ్నించారు. తన ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీఎం చంద్రబాబును డిమాండ్ చేశారు. 2008కి ముందున్న.. ఇప్పుడున్న ఆస్తులపై విచారణకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు.గతంలో కంటే ఒక్కరూపాయి ఎక్కువ ఉన్నా శిక్షించండని అని స్పష్టం చేశారు. నా ఆస్తి వెయ్యి కోట్లు ఉంటుందని అంటున్నారని.. దీనిపై చంద్రబాబు విచారణ జరిపి రూ.950 కోట్లను అమరావతి అభివృద్ధికి తీసుకుని.. మిగతా 50 కోట్లను తనకు ఇస్తే చాలని చెప్పారు. దీనిపై చంద్రబాబుకు కూడా లేఖ రాస్తానని అన్నారు. క్వార్ట్జ్ మైనింగ్‌పై ఈడీ విచారణకు సిద్ధమని తెలిపారు. ఈ విషయంలో ఈడీకి కూడా లేఖ రాస్తానని తెలిపారు. కావాలంటే కోర్టులో కూడా పిటిషన్ వేస్తానని చెప్పారు.

# లగచర్ల పరిహారమే కొడంగల్ ఎత్తిపోతల భూ నిర్వాసితులకు ఇవ్వాలని మంత్రికి వినతి



మక్తల్ ఆగష్టు 1: లగచర్ల రైతులకు ఇస్తున్న పరిహారమే నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల భూ నిర్వాసితులకు ఇవ్వాలని భూ బాధితులు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు.

భూ బాధితుల జిల్లా అధ్యక్షులు వెంకటరామరెడ్డిమాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌కు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కాన్రేపల్లి నుంచి నారాయణపేట జిల్లాలోని కాన్కుర్తి గ్రామం వరకు ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.

ఈ ఎత్తిపోతల వల్ల భూముల కోల్పోతున్న రైతులకు, మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించిన తర్వాతనే, భూ సేకరణ చేపట్టాలని మరోమారు మంత్రిని కోరారు. అధికారులు రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా, రైతులకు తెలియకుండానే రైతుల పొలాల్లోకి వచ్చి సర్వేలు చేయడం, రైతుల వద్ద అవార్డు కాపీలపై బలవంతంగా సంతకాలు చేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో చేపడుతున్న పారిశ్రామిక కారిడార్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఏ విధంగా పరిహారం చెల్లిస్తున్నారో, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయే రైతన్నలకు సైతం అదే విధంగా పరిహారం అందించాలని కోరారు. మంత్రి స్పందిస్తూ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు తప్ప, స్పష్టమైన పరిహారంపై ఎలాంటి హామీ ఇవ్వలేదని వాపోయారు.

భూముల కోల్పోయే రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా న్యాయమైన పరిహారం వస్తే తప్ప, భూములు ఇవ్వబోమని స్పష్టం చేశారు. మంత్రికి వినతి పత్రం అందించిన వారిలో సింగారం, కాన్కుర్తి, పేరపల్ల, మల్ రెడ్డి పల్లి, కాచివార్, కాన్రేపల్లి గ్రామ రైతులు గోపాల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, జిలాని, తరుణ్ రెడ్డి, రాజు గౌడ్, మచ్చేందర్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజు, రాధాకృష్ణ లతోపాటు అన్ని గ్రామాల రైతులు ఉన్నారు.

# పెద్దమునిగల్‌లో బ్రాహ్మణ సంఘం సమావేశం

నల్గొండ, ఆగష్టు 1:: దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం సమావేశం కుర్మేటి ఉమాశంకర్, కుర్మేటి రమా శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం చందంపేట మండలం పెద్దమునిగల్ గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుర్మేటి రవిప్రసాద్ శర్మ మాట్లాడుతూ.. ప్రజలంతా వరలక్ష్మి వ్రతాన్ని మూడవ శుక్రవారం అయినా 8 /8 /2025 రోజున జరుపుకోవాలని సూచించారు. అలాగే వినాయక చవితి 27/8/25 బుధవారం రోజున, 5/9/25 శుక్రవారం రోజున గణేష్ నిమజ్జనం నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.

సమావేశంలో సంఘ భవనం కోసం దేవరకొండ శాసనసభ్యుడు నేనావత్ బాలునాయక్‌ను బ్రాహ్మణ ులంతా కలవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కుర్మేటి వంశీ కృష్ణ, గారపాటి భాస్కర్ శర్మ, చింతపల్లి శ్రీనివాస్ శర్మ, గొట్టిముక్కల గణేష్ శర్మ, మార్చాల శ్రీనివాస్ శర్మ, కుర్మేటి భిక్షపతి శర్మ, చెరుకుపల్లి అజయ్ శర్మ, ప్రభాకర్ శర్మ, గంపా శశికుమార్, చింతలపల్లి వెంకటేశ్వర శర్మ, నరహరిరావు, నెమళ్ల వెంకట్, సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి, తదితర బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ బరాజ్‌కు తగ్గిన వరద

వరంగల్, ఆగష్టు 1: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలోని కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అంతర్భాగమైన లక్ష్మీ(మేడిగడ్డ) బరాజ్‌కు వరద ప్రవాహం క్రమంగా తగ్గుతున్నది. గురువారం బరాజ్ ఇన్‌ఫ్లో 2,40,460 క్యూసెక్‌లు ఉండగా, శుక్రవారం 2,30,890 క్యూసెక్‌లకు తగ్గింది. బరాజ్‌లో మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రస్తుత నీటి ప్రవాహం బరాజ్ రివర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 91.60మీటర్ల ఎత్తులో ఉందని అధికారులు తెలిపారు.

కాళేశ్వరంలో గోదావరి నది ప్రవాహం నిలకడగా ఉంది. ప్రస్తుత నీటి మట్టం సుమారు 3 మీటర్ల ఎత్తులో ఉందని అధికారులు చెప్పారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీను మోసం చేసిన కాంగ్రెస్

## -వెంటనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలి

## -రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు అనేక హామీలు ఇచ్చిందని వెంటనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేసారు. వాటిలో ఒక్క దాన్ని కూడా నెరవేర్చకుండా బీసీలకు అన్యాయం చేసిందని విమర్శించారు.శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయలేక, కేంద్రంపై నింద మోపుతూ తప్పుడు ప్రచారం చేస్తూ కపటనాటకం ఆడుతోందని,కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామంటూ అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్, వాటి అమలుపై తాత్సారం చూపుతోందని దుయ్యబట్టారు.42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలును బిజెపి అడ్డుకుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా అసత్యం. బిజెపి 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటించింది.బీసీలకు హామీల అమలుపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు.రాజ్యాంగంలోని 73వ, 74వ సవరణల ప్రకారం, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలదే. 243ఆ(6) క్లాజ్‌లో దీనిని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ విషయంపై మేము అనేకసార్లు వివరించాం కూడా.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే పూర్తి అవకాశం ఉంది. అసెంబ్లీలో బిల్లు పాస్ అయింది, ఇప్పుడు జీవో జారీ చేయాల్సిన పని మాత్రమే మిగిలింది. కానీ కోర్టు అడ్డుకుంటుందని, బీజేపీ అడ్డుకుంటుందని బుకాయిస్తున్నారు.బీజేపీ ముస్లింలకు వ్యతిరేకం కాదు. కానీ నిజమైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో మాత్రం స్పష్టత అవసరం. చేతివృత్తులు, కులవృత్తులైన కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, చాకలి, మంగలి, గొర్లకాపరులు, గీతకార్మికులు, వ్యవసాయ కూలీలు వంటి వర్గాలకు ఈ రిజర్వేషన్లు వర్తించాలి. కాని మతపరంగా రిజర్వేషన్లు ఇవ్వడం సరికాదు.గతంలో సోనియా గాంధీ గారి నాయకత్వంలో, కేంద్రంలో బీసీలకు ఉన్న 27 శాతం రిజర్వేషన్లలో 4 శాతం తగ్గించి ముస్లింలకు కేటాయించారు. దీనిపై బీసీ సంఘాల తరఫున నేను సుప్రీంకోర్టులో కేసు వేశాను. కానీ కాంగ్రెస్ స్టే తెచ్చింది. త్వరలో తీర్పు వచ్చే అవకాశం ఉంది.మతపరమైన



రిజర్వేషన్లు అవసరం లేదని అనేక సందర్భాల్లో డా. బీఆర్ అంబేద్కర్ గారు స్పష్టంగా చెప్పారు. రిజర్వేషన్ల కోసం సామాజిక వివక్షత, ప్రజాస్వామ్యంలో జనాభాకు అనుగుణంగా కులప్రాతినిధ్యం లేకపోవడం వంటి రెండు ప్రమాణాలను పేర్కొన్నారు.కుల వివక్షతకు గురవుతున్న కులాలకు ? చదువు, ఉద్యోగం, అధికారం తదితరాల్లో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వివక్షను తొలగించవచ్చు. గతంలో రాజ్యాధిపత్యం సాగించిన నవాబుల వర్గాలైన ముస్లింలకు మత ఆధారిత రిజర్వేషన్లు ఇవ్వడం సరికాదు.ముస్లింల జనాభా 12 శాతం ఉన్నా, వారిలో 10 శాతాన్ని బీసీ లిస్ట్‌లో చేర్చడం ద్వారా నిజమైన బీసీలకు అన్యాయం జరిగింది.దేశంలో బీసీలకు నిజమైన ప్రాధాన్యం ఇస్తున్న పార్టీ బిజెపి మాత్రమే.స్వాతంత్ర్యం అనంతరం మొట్టమొదటిసారిగా బీసీ వర్గానికి చెందిన నాయకుడిని ప్రధానమంత్రిగా చేసింది బిజెపియే. గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత కూడా బిజెపి చెందుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉన్నత పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వంగా మోదీ ప్రభుత్వమే నిలిచింది.ప్రధాని మోదీ బీసీ కాదంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విమర్శలను ఖండిస్తున్నాం. ప్రధానిని విమర్శించే అర్హత రేవంత్ కు లేదు.బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు కేంద్రాన్ని నిందించడం తగదు.బ్రిటిష్ హయాంలో 1931లో చివరిసారిగా జనాభా లెక్కలతో పాటు కులగణన జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన జనాభా లెక్కలలో ఎప్పుడూ కులగణన ఎందుకు చేపట్టలేదు..? వాళ్లే తప్పుచేశామని కాంగ్రెస్ నాయకులే ఒప్పుకుంటున్నారు.దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని మోదీ ప్రభుత్వం చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంది. ఈ కులగణన రాజకీయ ప్రయోజనాలకు కాకుండా, సామాజిక అభివృద్ధికి దోహదపడేలా శాస్త్రీయంగా నిర్వహించనున్నారు.కులాల లెక్కలు తీస్తే జనాభా ప్రాతిపదికన బీసీలకు వాటా ఇవ్వాల్సి వస్తుందనే గతంలో కాంగ్రెస్ హయాంలో కులాల లెక్కలు తేల్చలేదు.జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంబద్ధమైన హోదా కల్పించిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిది.మోదీ ప్రభుత్వం పీఎం విశ్వకర్మ యోజన ద్వారా కులవృత్తులకు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా ఆదుకుంటోంది. పేద కులాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, సమాజంలో గౌరవంగా జీవించేలా మోదీ ప్రభుత్వం కృషిచేస్తోంది.కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసేసి బీసీని ముఖ్యమంత్రిని చేయాలి. కేవలం మాటలతో ప్రజలను మభ్యపెట్టి, రాజకీయ పబ్బం గడుపుకోవడమే కాంగ్రెస్ లక్ష్యం.బీసీలందరూ బిజెపి వైపు పరుగెత్తుతున్నారు. అందుకే బీసీ రిజర్వేషన్లకు బిజెపి అడ్డుకుంటోందని తప్పుడు చేస్తున్నారు.తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని ప్రకటించింది.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు (ఆగస్టు 2న) బిజెపి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద పెద్దఎత్తున మహాధర్నా చేపట్టాలని నిర్ణయించడం జరిగింది.ఈ మహాధర్నాలో బీసీ సంఘాలు, బీసీ నాయకులు పెద్దఎత్తున పాల్గొని కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరుతున్నాను.అసలు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో నాటకాలు మాత్రమే. బీసీల మీద నిజమైన ప్రేమలేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడం ఇష్టంలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ నాయకులకు మాత్రమే కాదు, వారికే తప్పుడు సమాచారం ఇస్తున్నారు. కనీసం బీసీల తరఫున అఖిలపక్షం ఏర్పాటు చేయలేదు. బీసీ సంఘాలతో, మేధావులతో చర్చలు జరపలేదు. అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీకి బీసీలపై నిజమైన ప్రేమ ఎక్కడ ఉంది?కాంగ్రెస్ మంత్రివర్గంలో 42% బీసీలు ఎందుకు లేరు? నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 42% ఎందుకు ఇవ్వలేదు? ఇటీవల నియమించిన ఐదుగురు ఇన్ఫర్మేషన్ కమిషనర్లలో ఒక్క బీసీ కూడా లేరు. ఇది బీసీలపై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి.ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ చదువుతున్న బీసీ విద్యార్థులు ఫీజుల కోసం ఇబ్బందిపడుతుంటే 20 నెలల్లో ఒక్క పైసా ఫీజు రీయింబర్స్ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల కోట్లు అప్పు తీసుకుంది. రూ. 2 లక్షల కోట్ల ఆదాయం కూడా వచ్చింది. మొత్తం రూ. 4 లక్షల కోట్లు వచ్చాయి. అందులో బీసీ విద్యార్థుల కోసం రూ. 6 వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కూడా చెల్లించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చదువుకునే విద్యార్థులకంటే .. కాంట్రాక్టర్లే ముఖ్యం.ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని మంచి పేర్లు పెట్టి, బీసీ గురుకులాలన్నీ రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. కార్పొరేట్ విద్య అందిస్తామన్నారు. గురుకులాలు అవసరమే లేదంటారా? కాంగ్రెస్ కు బీసీలపై చిత్తశుద్ధి లేదు. బిజెపి పై బురదజల్లి తప్పించుకోవాలనేకుట్ర చేస్తున్నది. కానీ ప్రజలు మోసపోరు.తెలంగాణ ప్రజలకు రాజకీయ చైతన్యం ఉంది. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారు.తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు గారు విద్యార్థి దశ నుంచే బీసీ ఉద్యమాలకు మద్దతుగా ముందుండి పోరాడారు. బీసీ విద్యార్థులకు హాస్టళ్లు కావాలి, స్కాలర్‌షిప్స్ రావాలి, ఫీజు రీయింబర్స్‌మెంట్ కావాలి అని జరిగిన అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. రాంచందర్ రావు గారితో కలిసి యూనివర్సిటీలో ఉద్యమించాం. బీసీల సంక్షేమంపై ఆయనకు స్పష్టమైన కమిట్‌మెంట్ ఉంది.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం కోసం కట్టుబాటుతో పనిచేశారు. గతంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం నేను ఐదు రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేశాను. ఆ సమయంలో ఒక్క బీసీ నాయకుడైనా నాకు మద్దతుగా కూర్చోలేదు. కానీ కిషన్ రెడ్డి గారు ఐదు రోజులు నిరాహారదీక్ష చేశారు. నేను గాంధీ హాస్పిటల్‌కు వెళితే, ఆయనను నిమ్స్‌కు తరలించారు. ఆయన దీక్ష వెనుక కారణం.. ఆయన కమిట్‌మెంట్. బీసీలు చదువుకోవాలి, ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందాలి అనే నమ్మకంతో కిషన్ రెడ్డి గారు పోరాడారు. నేను చేసిన ఉద్యమానికి ఆయన అండగా నిలిచారు. కేవలం బీసీ కులంలో పుట్టినదానికే అర్హత ఉండదు. బీసీల సమస్యల పట్ల ఉన్న నిజమైన కమిట్‌మెంట్ అవసరం. బీసీల కోసం పోరాడినవాళ్లతో కలిసి పనిచేయాలి. అప్పుడే ఈ పేద కులాల అభివృద్ధి సాధ్యమవుతుంది.

# గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి అస్సాం సీఎం హామీ : టీటీడీ చైర్మన్



తిరుపతి, ఆగష్టు 1: అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపునకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ హామీ ఇచ్చారని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు సీఎంను గౌహతిలో మర్యాదపూర్వకంగా కలిసి స్థలం కేటాయింపుపై చర్చించామని వివరించారు.

ఈ మేరకు స్పందించిన ముఖ్యమంత్రి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇస్తూ, రాష్ట్ర రాజధానిలో స్వామి వారి ఆలయం నిర్మించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారని అన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించే ఆలయం ద్వారా హిందూ మత ధర్మ పరిరక్షణ, హిందూ సాంప్రదాయం , హిందూ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేయగలమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

స్వామి వారి ఆలయ నిర్మాణం ద్వారా ఈశాన్య భారత ప్రజలకు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిని త్వరగా తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ జీవీఆర్ శాస్త్రి తదితరులున్నారు.

# సహనం కోల్పోతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు

హైదరాబాద్ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఓ పత్రికకు సంబంధించి 10వ వార్షికోత్సవ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులను హేళన చేసేలా మాట్లాడిన వ్యాఖ్యలను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ తీవ్రంగా ఖండించారు.స్వేచ్ఛా ప్రాధాన్యత ఉన్న నాలుగో స్థంభంగా ఉన్న మీడియా, జర్నలిస్టుల పట్ల హేళనగా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ ఆలోచనా ధోరణికి నిదర్శనం. ఇది గౌరవప్రదమైన వృత్తిని కించపరచే చర్య అని పేర్కొన్నారు.ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు ఎన్నో కష్టాలను భరిస్తూ తమ బాధ్యతను నిర్వర్తిస్తున్నారని,రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరుగుతూ "రాజ్యాంగాన్ని కాపాడాలి" అంటూ నీతులు చెబుతారు. అలాంటిది, అదే రాజ్యాంగంలో నాలుగో స్థంభంగా చెప్పబడిన మీడియాపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం? మీడియాపై కాంగ్రెస్ నేతలు నిరంకుశంగా మాట్లాడటం వారి అసలైన మనస్తత్వాన్ని చూపుతోందని విమర్శించారు.వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే మీడియాపై వివక్ష ఉంది. ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ సమయంలో మీడియాను అణచివేసిన దాఖలాలు అందరికీ తెలుసు. ఇప్పుడు అదే ధోరణిని రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో, రేవంత్ రెడ్డి ప్రవర్తన ఎమర్జెన్సీ 2.0కి ముందుచూపు కావచ్చు.జర్నలిస్టులలో లోపాలుంటే వాటిని నిర్మాణాత్మకంగా ఎదుర్కొని మార్గనిర్దేశం చేయాల్సింది ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి బాధ్యత. కానీ జర్నలిస్టులను తక్కువచేసేలా, అగౌరవపర్చేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరం.ఇదే ధోరణిని బీఆర్ఎస్ పార్టీ కూడా అనుసరిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ కూడా మీడియాను తన శత్రువుగా మార్చుకుంది. ఇటీవల ఓ టీవీ ఛానల్ పై బీఆర్ఎస్ దాడులకు ఉసిగొల్పింది. మరో చానల్ కు బాహాటంగా బెదిరించింది. ఇది చూస్తే స్పష్టమవుతోంది.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మీడియా అంటే సహనం లేదన్నది. ప్రజాస్వామ్యంలో ఈ ధోరణులు ప్రమాదకరమని ఎన్.వి.సుభాష్ ఆందోళన వ్యక్తం చేసారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం.. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా..!



రాయపోల్ ఆగస్టు 01 : దౌల్తాబాద్ మండల పరిధిలోని దీపాయం పల్లి గ్రామానికి చెందిన దేవుడి పెంటా రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. ఇంటి పెద్దను కోల్పోయిన ఆ కుటుంబాన్ని శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబానికి అధైర్యపడవద్దని, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పేదలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

ఆపదలో ఉన్న నిరుపేదలు, పార్టీ కార్యకర్తలను ఆదుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిక్కుడు సత్యనారాయణ, షేర్ పల్లి బందారం మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, నాయకులు దుర్గేష్ ,జయరాం రెడ్డి నల్ల శ్రీనివాస్ చంద శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదం.. మంత్రి మానవత్వం

అమరావతి, ఆగష్టు 1: నంద్యాల జిల్లా లోని ఆళ్లగడ్డ నియోజకవర్గం దొర్నిపాడు వద్ద గురువారం బైక్ యాక్సిడెంట్ అయి రోడ్డుమీద పడి ఉన్న వ్యక్తిని రాష్ట్ర రోడ్ అండ్ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గుర్తించి, తక్షణమే స్పందించారు.

ఈ ప్రమాదంలో రోడ్డుపై పడి ఉన్న యువకుడిని గుర్తించి.. వెనువెంటనే కాన్వాయ్ ఆపి.. ఆటో పిలిపించి.. యాక్సిడెంట్ లో గాయపడ్డ వ్యక్తిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని మంత్రి బీసీ ఆదేశించారు.

ఆళ్లగడ్డ ప్రభుత్వాస్పత్రి వైద్యులతో మాట్లాడి గాయపడ్డ బాధితుడికి మెరుగైన చికిత్స అందించాలని మంత్రి ఆదేశించారు. ప్రమాద ఘటన చూసిన వెంటనే మంత్రి కాన్వాయ్ ఆపడం, ఆయన స్పందించిన తీరు, బాధితుడికి ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడం.. ప్రత్యక్షంగా చూసిన స్థానికులు మంత్రిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం.. హైదరాబాద్‌లో రూ.11 కోట్లు స్వాధీనం



అమరావతి, ఆగష్టు 1: ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్ శివారులోని సులోచన ఫామ్‌హౌజ్‌లో సోదాలు నిర్వహించిన ఏపీ సిట్ అధికారులు రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఏ40 వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారంతో సిట్ అధికారుల ఈ సోదాలు నిర్వహించారు.ఏ1 రాజ్ కేసిరెడ్డి ఆదేశాలతో నగదు దాచినట్లుగా వరుణ్, చాణక్య అంగీకరించారు. ఈ నేపథ్యంలో వరుణ్ ఇచ్చిన సమాచారంతో ఏపీ సిట్ అధికారులు బుధవారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫామ్‌హౌస్‌లో సోదాలు నిర్వహించారు. 12 బాక్సుల్లో దాచిపెట్టిన రూ.11కోట్లను గుర్తించారు. ఆ మొత్తాన్ని అధికారులు సీజ్ చేశారు. ఈ డబ్బును 2024 జూన్‌లో దాచినట్లుగా అధికారులు వెల్లడించారు. నగదు లభ్యమైన సులోచన ఫామ్‌హౌజ్ ప్రొ.బాల్‌రెడ్డి పేరు మీద ఉన్నట్లు తెలుస్తోంది.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.